# విద్యార్థి వెలుగు

Volume VII - Issue XII - Dec 2024



## దైవిక శరీరధారణ

# క్రిస్మస్ వార్త అందరికీ చెప్పాలి

ప్రపంచ పరిస్థితులను పరిశీలిస్తే, మన హృదయాలను విషాదం ఆవహిస్తుంది. ఇశ్రాయేలు–ఇరాన్ యుద్ధం, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం – సంవత్సరాలుగా ద్వేషం, యుద్ధాలు మరియు మరణాలు మనల్ని చుట్టుముట్టుతున్నాయి. భారతదేశంలో ముఖ్యంగా, అత్యాచారాలు, ఆత్మహత్యలు, డిజిటల్ దోపిడీలు మరియు ద్వేషాల వార్తలు ప్రతిరోజూ వార్తాపత్రికల్లో చూస్తుంటే, మన మనస్సులను కలచివేస్తున్నాయి.

పుష్ప సినిమా కోసం వచ్చిన ఓ తల్లి, కుమారులు త్రొక్కిసలాటకు గురై తల్లి ప్రాణాలు కోల్పోవడం, కుమారుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడం చూస్తే, మన హృదయాలు విషాదంతో నిండిపోతాయి. తమ ఆనందాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకొని, తోటివారిని పట్టించుకోకపోవడం వల్లే ఈ విషాదకర ఘటనలు జరుగుతున్నాయి. ఇటువంటి ఘటనలతో పాటు, డబ్బు కోసం హత్యలు, కుటుంబ కలహాలు – ఇవన్నీ మానవుని పాప స్వభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

“ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు” (రోమా 3:23). ఈ వాక్యం మన పరిస్థితిని స్పష్టంగా తెలియజేస్తుంది.

### నిరీక్షణ

అయితే, పాపంలో నశించిపోతున్న మానవాళిని దేవుడు అపారమైన ప్రేమతో చూస్తున్నాడు. ఆయన ప్రేమకు నిదర్శనంగా, యేసు ప్రభువు మానవాళి పాపపు భయాల నుండి విడుదల చేసి, మనల్ని రక్షించడానికి ఈ లోకంలో జన్మించారు. ఆయన జన్మించినప్పుడు, ఆయన జన్మ కారణాన్ని దేవుని దూత యోసేపుకు స్పష్టంగా తెలియజేసింది. “తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను” (మత్తయి 1:21).

### ఆయన మాత్రమే సమర్థుడు

యేసు ప్రభువు మనల్ని రక్షించడానికి ఈ లోకానికి వచ్చాడు (లూకా 19:10). మనం పాపంలో, విషాదంలో మరణించకుండా, మన పక్షముగా, మన కోసం మరణించాడు (రోమా 5:8). యేసు ప్రభువును మనం విశ్వసించినట్లయితే, ఆయన మనలను దేవుని ఉగ్రత నుండి తప్పించి, నీతిమంతులుగా తీర్చును.

### క్రిస్మస్ ఆరాధన

ఇంతగా మన కోసం రక్తం కార్చి, ప్రాణాలర్పించిన జీవదాత మన ప్రభువైన క్రీస్తుకు మనం కృతజ్ఞతలు, ఆరాధన సమర్పించాలి. ఆయన మన పాపములను క్షమించడమే గాక, మనలను ఆయన రాజ్య వారసులుగాను, యాజకులుగాను చేశాడు.

“మనలను ప్రేమించుచు తన రక్తము వలన మన పాపముల నుండి మనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగయుగములు కలుగును గాక, ఆమెన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను జేసెను” (ప్రకటన 1:6).

ఈ గొప్ప ప్రేమను మనం మాత్రమే కలిగి ఉండకుండా, సువార్త వినని వారికందరికి, ముఖ్యంగా విద్యార్థులకు వివరించాలి. అప్పుడు క్రిస్మస్ సంతోషం అందరిది అవుతుంది.

అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు!

– దాసరి రాజేష్

# విద్యార్థి వెలుగు

Vol. VII - Issue XII - Dec 2024

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:
Mr. K. John Bhushanam, Cyderabad

UESI PT TG Branch Sec.:
Mr.V Rajendra Prasad, Hyderabad

**Members:**
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad
Mr. S. Jayaraju, Hyderabad
Mr. Raja Sekhar Addanki, Cyderabad
Mrs. L.Vinodha, Sangareddy



## CONTACT DETAILS

The Editor, Vidyarthi Velugu
UESI Publication Trust - Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village,
Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Ph: 9491595765
Email: editorvv2018@gmail.com


**SCAN THE QR CODE TO SUBSCRIBE VIDYARTHI VELUGU MAGAZINE**

**Annual (Hard+Soft copy)**
Students -150/-
Graduates - 300/-

**For 3 Years (Hard+Soft copy)**
Students - 450/-
Graduates - 900/-

**Life (10 Years - Hard+Soft copy)**
Students & Graduates - 2000/-

**Overseas (10 Years - Soft copy)**
Students & Graduates - 2000/-

**Publication Trust Account**

| | |
|---|---|
| Name | - UESI PUBLICATION TRUST |
| Bank | - Canara Bank |
| A/C No | - **0624101037187** |
| Branch | - East Maredpally, Secunderabad |
| IFSC code | - CNRB0000624 |

Kindly inform the office after depositing amount. Ph. **8985482388**

**Please furnish the following details**
Address, Pincode, Phone Number, Mail Id, Payment Transaction Details

**THEMES:**

January - Learn On
February - Race

Please send your writeups on or before **10th of every month** to editorvv2018@gmail.com

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విషయ సూచిక


| | |
|---|---|
| క్రీస్తు జన్మ | 4 |
| యేసు జన్మ: ఒక దైవిక సంఘటన | 8 |
| యేసుక్రీస్తు జన్మదినం | 13 |
| The Life and Ministry of Mr. Amar Dev Prasad and Mrs. Olivia Benjamin | 16 |
| విద్యార్థి పరిచర్యకై తెరవబడిన గృహాలు | 21 |
| విశ్వమంతా ప్రకటించాలి క్రీస్తు వాణి | 25 |
| బహుగా ఫలించాలి | 28 |
| ఆ క్రిస్మస్ సాయంత్రం | 29 |





## విజ్ఞప్తి

1. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి.సాయి కుమార్ (79933 97630) ను సంప్రదించగలరు.
2. ప్రతి నెల ప్రార్థనాంశాలు 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు.

- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్



# క్రీస్తు జన్మ

## దైవ శరీరధారణకు లోతైన అర్థం

పాత నిబంధనలో దేవుడు మానవుడిని తన స్వరూపంలో, తన పోలికలో సృష్టించాడని మనం చదువుతాం. కానీ, క్రొత్త నిబంధనలో మనం మరింత అద్భుతమైన సత్యాన్ని చూస్తాం – దేవుడు మానవుని పోలికలో జన్మించడం! యేసుక్రీస్తు మానవునిగా పుట్టినప్పటికీ, ఆయన నూరు శాతం దైవత్వాన్ని కలిగి ఉన్నాడు. ఈ రెండు స్వభావాలు – దైవ స్వభావం మరియు మానవ స్వభావం – ఆయనలో అద్భుతంగా కలిసి ఉన్నాయనేది నిర్వివాదాంశం. ఈ సత్యాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఎటువంటి ఉదాహరణ కూడా సరిపోదు.

"శరీరధారణ" అనే సిద్ధాంతం దేవుడు శరీరధారియై మానవునిగా జన్మించాడనే సత్యాన్ని వివరిస్తుంది. ఫిలిప్పీ 2:6–8 వచనాలు ఈ సత్యాన్ని స్పష్టం చేస్తాయి: "ఆయన దేవుని స్వరూపి అయి ఉండి కూడా, దేవునితో సమానత్వం పొందాలని కోరలేదు. కానీ తనను తాను ఏమీ లేనివానిగా చేసుకొని, సేవకుని స్వరూపం ధరించి, మనుష్యుల పోలికలో జన్మించాడు. మనిషి రూపంలో కనిపించినప్పుడు, తనను తాను తగ్గించుకొని, మరణం పొందడానికి కూడా విధేయుడయ్యాడు, అది క్రూర మరణం."

తండ్రి, కుమారుడు (యేసుక్రీస్తు) మరియు పరిశుద్ధాత్మ, వారి స్వభావం, లక్షణాలలో సమానమే. కానీ, దేవుని కుమారుడైన క్రీస్తు తండ్రి అయిన దేవుని స్థాయిని ఆశించలేదు. ఆయన విధేయునిగా మనుష్యుల హేళనకు, తిరస్కారానికి గురయ్యాడు.

### ప్రవచనాలు

యెషయా, ప్రభువైన యేసుక్రీస్తు రాకడకు 700 సంవత్సరాలకు పూర్వమే ఆయన పుట్టుకను స్పష్టంగా ప్రవచించాడు. యెషయా 7:14లో, "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు" అని పేరు పెట్టుదురని చెప్పబడింది. ఇది నిజంగా మానవాతీతమైన, అద్భుతమైన సంభవానికి ఒక ఆశ్చర్యకరమైన ప్రవచనం.

కన్యకకు సంతానం కలగడమనేది ఒక ప్రత్యేకమైన సూచన. ఈ సంఘటనతో యోసేపుకు ఎటువంటి సంబంధం లేదు. అయితే, యేసుక్రీస్తుకు చట్టబద్ధమైన తండ్రిగా యోసేపును దేవుడు ఎంచుకున్నాడు.

యెషయా 53వ అధ్యాయంలో, యేసుక్రీస్తు అనుభవించవలసిన బాధలు స్పష్టంగా వివరించబడ్డాయి. ఆయన మన కోసం బాధలు పొందడం గూర్చి ముందుగానే చెప్పబడింది.

మరోవైపు, యెషయా 9:6లో, బానిసత్వమనే కాడిని తొలగించి, నిజమైన శాంతిని ప్రసాదించే "గొప్ప సమాధానాధిపతి" గా ఆయన గురించి చెప్పబడింది.

### మొదటి వాగ్దానం

ఆదికాండం 3:15 వచనంలో మానవజాతికి మొదటి సువార్త వాగ్దానం (ప్రోటో ఇవాంజిలియం) దాగి ఉంది. ''మరియు నీకును స్త్రీకిని నీ సంతానమునకును ఆమె సంతానమునకు వైరము కలుగజేసెదను. అది నిన్ను తల మీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువని" అని దేవుడు సర్పానికి చెప్పాడు. ఇక్కడ దేవుడు ఒక స్త్రీ ద్వారా ఒక పాపరహితుడైన వ్యక్తి జన్మిస్తాడని, ఆయన సాతాను తలను చితక త్రొక్కి, విజయం సాధిస్తాడని వాగ్దానం చేస్తున్నాడు.

ఈ వాగ్దానం సిలువ మరణంలో నెరవేరింది. యేసుక్రీస్తు సిలువ మరణం ద్వారా సాతానుకు అపజయం కలిగించాడు. దేవుని కుమారుడు మనిషి రూపంలో భూమికి వచ్చి, మన పాపాలన్నింటినీ మోసి, మనకు రక్షణ కలిగించాడు. ఇది ఆదికాండం 3:15లో ఇవ్వబడిన వాగ్దానం యొక్క సారాంశం.

అయితే, ప్రకటన 20:10లో సాతాను యొక్క చివరి పతనం గురించి మనం చదువుతాం. అక్కడ "సర్పమును అనగా సాతానును అగాధములో పడవేసి, ఇకమీదట జనములను మోసగించకుండునట్లు బంధించబడెను" అని వ్రాయబడి ఉంది. కానీ, ఆదికాండం 3:15లో మనం చూసినట్లు సర్పం రక్షకుని కాలిపై గాయం చేస్తాడని కూడా ఉంది. సాతాను యేసును గాయపరచి వేధించగలడు, కానీ ఆయనను నాశనం చేయలేడని సూచిస్తుంది. యేసును గాయపరచిన అవే గాయాలు మనకు రక్షణను కలిగించాయి.

### క్రీస్తు జననం

యేసు ప్రభువు మహా బలిష్టుడైన దేవుడు, ప్రపంచానికే రారాజు. కానీ రాజోచిత వైభవం, ఆడంబరాలతో, రాజ ఠీవితో ఆయన రాలేదు. బదులుగా, ఆయన పేదవానిగా, చిన్నబాలునిగా, సేవకునిగా, పేరు ప్రతిష్టలు లేనివానిగా మన మధ్యకు వచ్చాడు. మెస్సీయ రాక కోసం వేలకొద్ది సంవత్సరాల ఎదురుతెన్నులు ఫలించాయి.

యేసు తల్లియైన మరియ, అభిషిక్తుణ్ణి కనే అపురూపమైన గౌరవం లభించినప్పటికీ, ఇతర మనుష్యులలాగే తనకూ ముక్తిప్రదాత అవసరమని గుర్తించింది (లూకా 1:47). దేవదూతలు అతి శ్రేష్టమైన వార్త ప్రకటించారు. ఈ శుభవార్తను నమ్మే ప్రతి ఒక్కరి హృదయంలో నిజమైన, శాశ్వతమైన ఆనందం నింపబడుతుంది.

### యేసుక్రీస్తులోని మానవ లక్షణాలు

యేసుక్రీస్తు, దేవుని కుమారుడు అయినప్పటికీ, మానవ లక్షణాలతో కూడిన వ్యక్తిగా ఈ లోకంలో జన్మించాడు. ఆయన మానవత్వం గురించి బైబిల్ అనేక విషయాలను వెల్లడిస్తుంది. ఇక్కడ, యేసుక్రీస్తులోని కొన్ని ముఖ్యమైన మానవ లక్షణాలను పరిశీలిద్దాం.

1) **భూమిపై జన్మ:** యేసుక్రీస్తు మనలాగే ఒక స్త్రీ గర్భం ద్వారా జన్మించాడు.
2) **దేహం, మనస్సు, ఆత్మ:** యేసుక్రీస్తుకు మనలాగే దేహం, మనస్సు, ఆత్మ ఉన్నాయి.
3) **వృద్ధి:** ఆయన జ్ఞానం, వయస్సు, దేవుని దయ, మనుష్యుల దయలో వృద్ధి చెందాడు.
4) **తల్లిదండ్రులకు లోబడి ఉండటం:** యేసుక్రీస్తు తన తల్లిదండ్రులైన మరియ, యోసేపులకు లోబడి ఉన్నాడు.
5) **మానవ అవసరాలు:** ఆయనకు ఆకలి, దప్పిక, అలసట వంటి అనేక మానవ అవసరాలు ఉన్నాయి.
6) **భావోద్వేగాలు:** యేసుక్రీస్తు శోధింపబడ్డాడు, విధేయత నేర్చుకున్నాడు, నిద్రించాడు, కన్నీళ్లు విడిచాడు, ప్రేమించాడు, కనికరం చూపాడు, దు:ఖించాడు, కలవరపడ్డాడు.
7) **ప్రార్థన మరియు కృతజ్ఞతాస్తుతులు:** యేసుక్రీస్తు ప్రార్థించాడు మరియు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు.
8) **బాధ మరియు బలియాగం:** ఆయన తన యెదుట

ఉంచబడిన ఆనందం కొరకు అవమానమును నిర్లక్ష్యపెట్టాడు. రక్త మాంసములలో పాలి వాడయ్యాడు, శ్రమ పెట్ట బడ్డాడు, మృతి చెందాడు, పాతిపెట్టబడ్డాడు.

## యేసుక్రీస్తులోని దైవ లక్షణాలు

యేసుక్రీస్తు, క్రైస్తవ విశ్వాసానికి కేంద్ర బిందువు, అనేక దైవ లక్షణాలతో నిండి ఉన్నాడు. ఆయన దేవుని కుమారుడు, రక్షకుడు మరియు ప్రభువుగా విశ్వసించబడుతున్నాడు. ఆయనలోని కొన్ని ప్రధాన దైవ లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1) **ప్రవచనాల నెరవేర్పు:** ప్రవక్తలు 351 కంటే ఎక్కువ ప్రవచనాల ద్వారా యేసును గూర్చి ముందుగానే వ్రాశారు. ఈ ప్రవచనాలు ఆయన జననం, సేవ, మరణం మరియు పునరుత్థానం వంటి సంఘటనలను ముందుగానే తెలియ జేశాయి.

2) **సర్వశక్తిమంతుడు:** యేసుకు అన్నిటిపైనా అధికారం ఉంది. వ్యాధులను నయం చేయడం, దయ్యాలను తరిమికొట్టడం, మరణించిన వారిని సజీవులుగా చేయడం ఆయన సర్వశక్తిని చాటుతాయి. ఆయన పాపం, ఆచారాలు మరియు మరణంపై కూడా అధికారం కలిగియున్నాడు.

3) **సర్వజ్ఞాని:** యేసుకు అన్నిటి గురించి తెలుసు. శాస్త్రుల హృదయాలోచనలు, ఇస్కరియోతు యూదా కుట్ర, సమరయ స్త్రీ చరిత్ర మరి యు శిష్యుల ఆలోచనలను ఎరిగిన వ్యక్తి.

4) **సర్వాంతర్యామి:** ఆయనకు మరుగైనది ఏదీ లేదు.

5) **ఆరాధించబడ్డాడు:** దేవదూతలు, గొర్రెల కాపరులు, జ్ఞానులు, అధికారులు మరియు అపొస్తలులు వంటి అనేక మంది ఆయనను ఆరాధించారు.

6) **దేవుని స్వరూపి:** యేసు సర్వసృష్టికి ఆది సంభూతుడై ఉన్నాడు. దేవునితో ఆయనకు అనుబంధం ఉంది.

7) **సృష్టికర్త:** సర్వమును ఆయన యందు సృజింపబడెను, ఆయన ద్వారాను, ఆయనను బట్టియే సృజింపబడెను.

8) **సమస్తమునకు వారసుడు:** ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సు, దేవదూతల కంటే శ్రేష్టుడు, మరియు ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి యున్నాడు.

9) **పాపరహితుడు:** యేసులో పాపం లేదు.

10) **ప్రేమామయుడు:** ఆయన ప్రేమ మరియు కరుణతో నిండి ఉన్నాడు.

11) **గొప్ప ప్రధాన యాజకుడు:** మనం దేవుని సన్నిధిలోకి రావడానికి ఆయన మార్గం సుగమం చేశాడు.

12) **పునరుత్థానుడయ్యాడు:** మరణమును గెలిచాడు.

13) **ఆరోహణమయ్యాడు:** ఆయన పరలోకానికి మేఘములలో కొనిపోబడ్డాడు.

14) **తిరిగి రానున్నాడు:** పరలోకము నుండి తిరిగి ఈ లోకానికి రారాజుగా రానున్నాడు.

## క్రీస్తు మరణం

మనం దేవునితో సఖ్యపడేందుకు, పాపవిమోచన పొందేందుకు మనకు బదులుగా యేసుక్రీస్తు అనేక వేదనలు, శ్రమలు అనుభవించాడు. మన పాపాలకు న్యాయంగా పొందవలసిన శిక్షను సిలువలో ఆయన భరించాడు. ఈ సిలువపై చిందించబడిన రక్తంలో మనలను పాపరహితులుగా, పరిపూర్ణులుగా మార్చే అద్భుతమైన శక్తి ఉంది.

సిలువ మరణం అనేది ఒక వ్యక్తి చనిపోయేందుకు ఉన్న అతి అవమానకరమైన, హింసాత్మకమైన విధానం. అయితే, తండ్రి చిత్తాన్ని నెరవేర్చి మన పాపాలకు ప్రాయశ్చిత్తం చేయడానికి యేసుక్రీస్తు ఆ విధానాన్ని స్వీకరించాడు. తండ్రియైన దేవుని ఏర్పాటును శిరసావహిస్తూ ఆయన సిలువపై మరణించాడు. దీనివల్లే తండ్రి ఆయనను హెచ్చించాడు, ఆయనకు మహిమను కలిగించాడు.

దేవుని సంకల్పం ప్రకారం, ప్రతి ఒక్కరూ యేసు క్రీస్తే ప్రభువని ఒప్పుకోవాలి. ఇది దేవుని ఆజ్ఞ మరియు ఆయన ఆశ. ఇష్టమున్నా లేకపోయినా, ప్రతి ఒక్కరూ ఒక రోజు ఈ సత్యాన్ని గ్రహించి, దేవునికి లోబడి యేసు క్రీస్తును ప్రభువుగా ఒప్పు కొనవలసిన సమయం వస్తుంది.

### ముగింపు

దేవుని కుమారుడైన యేసుక్రీస్తును ప్రభువుగానూ, రక్షకునిగానూ స్వీకరించిన వారికే దేవుని అనుగ్రహం, పాప విముక్తి, శాంతి లభిస్తాయి. ఇది క్రైస్తవ విశ్వాసానికి ఆధారం. ఆయనతో సహవాసం చేస్తూ, నిరంతరం ప్రార్థనలోనూ, వాక్య ధ్యానంలోనూ కొనసాగుతూ, ఆయన స్వరూపానికి మార్చబడటమే మన విధి. ఈ మార్పు ద్వారా మన సంబంధాలు, విలువలు అత్యున్నతంగా మార్చబడతాయి. మనకు ఎదురయ్యే విషమ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనగలుగుతాము.

యేసుక్రీస్తు ప్రభుని జననం, మరణం మరియు పునరుత్థానం దేవుని అద్భుతమైన ప్రణాళికను అర్థం చేసుకోవడానికి నిదర్శనాలు. క్రిస్మస్ దినాలలో, మనం ఆయన మానవునిగా భూమి మీదకు రావడాన్ని పండుగగా జరుపుకుంటాం. ఆయన మనకోసం రక్తమాంసాలు గల మానవుడయ్యాడు. మొదటి నుండి చివరి వరకు కృప, సత్యాలతో నిండియున్న ఆయన జీవితం మనకు పూర్తిగా అర్థం కాకపోయినప్పటికీ విశ్వాసం ద్వారా మనమంతా ఆ సత్యాన్ని స్వీకరించాలి.

అప్పుడే, కృప వెంబడి కృపను పొందుకుంటాం (యోహాను 1:16). దేవుని కృప అనంతమైనది, ఆయన అందరినీ ప్రేమిస్తాడు. ఆయన సంకల్పాన్ని అంగీకరించి, ఆయన మార్గంలో నడవడం ద్వారా, మనం నిజమైన శాంతి, ఆనందం, నిత్యజీవాన్ని పొందగలం.



**Bibliography:**

1. Willmington's Guide to the Bible - Dr. Harold L. Willmington
2. వ్యాఖ్యాన సహిత పవిత్ర గ్రంథం



– డా॥ డి. మెర్సీ సుజాత,
ఓయూ జోన్, హైదరాబాద్


* * * * * *





**అవగాహన**

# యేసు జన్మ : ఒక దైవిక సంఘటన

## పాతనిబంధన దృక్పథంలో దేవుని రక్షణ ప్రణాళిక

క్రైస్తవ విశ్వాసానికి కేంద్రంగా ఉన్న యేసుక్రీస్తు జన్మ, ఒక సామాన్య సంఘటన కాదు. అది దైవిక ప్రణాళికకు శిఖరాగ్రం, దేవుని రక్షణ కార్యానికి ప్రారంభం. ఈ జన్మను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే, పాత నిబంధనలోని దేవుని వాగ్దానాలను, ఆయన మానవాళి పట్ల కలిగిన ప్రేమను మరియు ఆయన రక్షణ ప్రణాళికను అర్థం చేసుకోవడం అవసరం. ఈ ఆర్టికల్ నందు పాతనిబంధన దృక్పథం నుండి యేసు జన్మ వెనుక ఉన్న దేవుని రక్షణ ప్రణాళికను, ముఖ్యంగా దేవుని సృష్టి ప్రణాళికలో మానవాళి స్థానం మరియు మెస్సీయను గూర్చిన వాగ్దానాన్ని విశ్లేషిస్తూ, యేసు జన్మను ఒక దైవిక సంఘటనగా ఎలా చూడవచ్చో తెలుపబడినది.

### 1.సృష్టిలో బయలుపరచబడిన దేవుని రక్షణ ప్రణాళిక – మెస్సియాను గుర్చిన వాగ్దానము

### 1.1 సృష్టి – మానవాళి స్థానము

పాత నిబంధన “ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను” (ఆది 1:1) అనే గంభీరమైన వేదాంతపరమైన ప్రతిపాదనతో ప్రారంభమవుతుంది. ఈ వచనంలో ‘ఆదియందు’ అనే పదం ఒక నిర్దిష్టమైన కాలమును మరియు ‘భుమ్యాకాశము’ అనునది విశ్వంలో భూతల మరియు అంతరిక్షలో ఉనికిలో యున్న ప్రతిదానిని సూచిస్తాయి. దీని అర్థం దేవుడు ఒక నిర్దిష్ట కాలంలో విశ్వంలోని ప్రతిదాన్ని సృష్టించాడు. పాత నిబంధన దేవుని ఉనికి మరియు విశ్వం యొక్క సృష్టి ప్రస్తావనతో ప్రారంభించబడినది.

ఆదికాండం 1వ అధ్యాయంలోని సృష్టి నిర్మాణ క్రమములో ‘*bara*’ (సృజించెను) (ఆది. 1:1) మరియు ‘*asah*’ (చేసెను) (1: 26) అనే హీబ్రూ పదాలు వాడబడ్డాయి. ‘*bara*’ అనే హీబ్రూ క్రియాపదం ‘*elohim*’ (దేవుడు) తో మాత్రమే వాడబడుతుంది. ‘*bara*’ అనే పదం దేవుని ద్వారా సృష్టించబడిన ప్రతిది నూతనత్వ మరియు విశిష్ట స్థితిని కలిగియుండుటను సూచిస్తుంది. (‘*bara*’ speaks about fundamental newness and uniqueness what God brings into being)[1]. ‘*bara*’ పాత నిబంధనలో నిరంతరం సృష్టి కార్యకలాపాలకు సంబంధించిన విషయాలకు ఉపయోగించబడుతుంది మరియు క్రొత్తగా సృష్టించబడిన వస్తువును సూచిస్తుంది గానీ దానిని తయారు చేయడానికి ఉపయోగించిన పదార్థాన్ని సూచించదు.

దీని ఆధారంగా కొందరు పండితులు ‘*bara*’ అనే పదాన్ని లాటిన్ పదం “*creatio ex nihilio*” (శూన్యం నుండి సృష్టి) గా వ్యాఖ్యానించారు. అంటే నిరాకారమైన, శూన్యమైన స్థితిలో దేవుడు విశ్వంను నూతనమైన మరియు విశిష్టమైన రీతిలో సృష్టించాడు.

ఆదికాండము 1:26 వ వచనంలో, దేవుడు తన స్వరూపములోను, తన పోలిక చొప్పునను నరులను

చేసెనని చెప్పబడింది. 'చేసెను' అనే పదానికి హీబ్రూ భాషలో '*asah*' అనే పదం వాడబడింది. ఈ '*asah*' అనే పదం, ఇప్పటికే ఉన్న పదార్థాలను ఉపయోగించి ఏదైనా క్రొత్తగా సృష్టించేటప్పుడు వాడబడుతుంది. దేవుడు తన స్వరూపములోను, తన పోలిక చొప్పునను మానవులను చేయుట వలన వారు ఇతర జీవరాసులకు, జంతువులకు భిన్నంగా ఉన్నారు[2].

ఆదికాండము 2:7 వ వచనం ప్రకారం, దేవుడు నరుని నాసిక రంధ్రములలో జీవవాయువును ఊది, అతనికి జీవాత్మను ఇచ్చాడు. దీనివలన మానవులు దేవునితో సహవాసం, దేవుని జ్ఞానం, గ్రహించే మనస్సును కలిగి ఉన్నారు. ఈ ప్రత్యేక లక్షణాల వలన వారు ఇతరుల కంటే ప్రత్యేకమైన ఆధికృతను, బాధ్యతను కలిగి ఉన్నారు. దేవుడు, సృష్టి అంతటిపై వారిని గృహనిర్వహకులుగా, సంరక్షకులుగా నియమించాడు[3].

మొదటి మానవులు దేవునిపై ఆధారపడి, ఆయన ప్రతినిధులుగా సృష్టిలోని సమతుల్యత (integrity), సామరస్యత (harmony) కు భంగము కలుగకుండా చూడవలెనని దేవుడు ఉద్దేశించాడు.

### 1.2 మానవుని పాపము మరియు పతనము – మెస్సీయను గూర్చిన మొదటి వాగ్దానము

ఆదికాండము 3 వ అధ్యాయంలో వ్రాయబడినట్లు, ఆదాము మరియు హవ్వ దేవుని ఆజ్ఞకు అవిధేయులై పాపము చేసినందున దేవునితో, సృష్టితో గల సత్సంబంధాన్ని కోల్పోయి, దేవుని తీర్పునకు లోనయ్యారు. ఈ పాపం వలన సృష్టిలోని సమతుల్యత మరియు సామరస్యతకు కూడా నష్టం వాటిల్లింది. సర్పము, ఆదాము, హవ్వ మరియు సృష్టిపై దేవుడు తీర్పు ప్రకటించాడు. అయితే, అదే సమయంలో, వారు శాపం నుండి, తీర్పు నుండి విమోచింపబడునట్లు మెస్సియాను పంపబోతున్నానని దేవుడు వాగ్దానం చేశాడు.

స్త్రీ సంతానం నుండి రాబోయే మెస్సీయ లోకమును విమోచించునని దేవుడు మొదటి వాగ్దానం చేశాడు. బైబిల్ పండితులు దీనిని ఆదాము నిబంధన (*Adamic Covenant*) మరియు మొదటి సువార్త (*protoevangelium*) లేదా మొదటి శుభవార్త అని అభిప్రాయపడినారు. 'సంతానం' అనే పదానికి వాడబడిన '*zera*' అనే హీబ్రూ పదం ఒక పురుష లింగ ఏకవచన నామవాచకం. '*zera*' అనే హీబ్రూ పదం పాత నిబంధనలో తరచుగా వాడబడింది (ఆది. 4:25; 12:3; 17:12, 21; యెషయా 53:10).

ఆదిమ సంఘ పితరులైన జస్టిన్ మార్టైర్ మరియు ఐరినియస్, ఆదికాండము 3:15 లోని ప్రవచనాన్ని '*Christus Victor*' గా పేర్కొన్నారు[4]. మార్టిన్ లూథర్, స్త్రీ సంతానం (*zera - offspring*) ను సాతాను తలను చితుకగొట్టిన క్రీస్తుగా పేర్కొన్నాడు[5]. ఆది. 3:15 లో ప్రకటించ బడిన మెస్సియాను గూర్చిన వాగ్దానం పాత నిబంధన అంతటిలో కొనసాగింపబడింది.

## 2. పాతనిబంధన యందలి మెస్సీయను గూర్చిన వాగ్దానము

### 2.1. పంచ గ్రంథము నందలి మెస్సీయను గూర్చిన వాగ్దానము

మెస్సీయ అనే పదం హీబ్రూ మూల పదం '*msh*' నుండి వచ్చింది. దీని అర్థం 'అభిషేకం' ("*rub with oil*" or '*anoint*'). పాత నిబంధన గ్రీకు అనువాదం LXX లో మెస్సీయ అనే పదం '*christos*' గా తర్జుమా చేయబడింది[6].

ఆదికాండం 3:15 లో మెస్సీయను గూర్చిన వాగ్దానం పంచగ్రంథం అంతటా పునరావృత మవుతుంది. ఉదాహరణకు, అబ్రాహాము సంతానం

**Footnotes:**

1. Gordon Wenham, "Genesis 1-15 vol 1" in Word Biblical Commentary, (Texas: Word Books Publishers, 1987), 342.
2. Gordon Wenham, "Genesis 1-15 vol 1" in Word Biblical Commentary, 342.
3. George Hobson, Imago Dei: Man/Woman Creation in the Image of God: Implications for Theology, Pasoral Care, Eucharist, Apologetics, Aesthetics, (Eugene,Wipf and Stock Publishers, 2019), 51.
4. James R. Payton, Jr., Irenaeus on the Christian Faith: A Condensation of Against Heresies (Eugene, Pickwick, 2011), 83. Quoted by Jonathan M. Cheek, in "The Individual and Collective Offspring of the woman: The Canonical Outworking of Genesis 3: 15" Themelios Article: vol 48.
5. Martin Luther, Lectures on Genesis: Chapters 1-5, (Saint Louis: Concordia, 1958), 191.
6. O. A. Piper, "MESSIAH" in The International Standard Bible Encyclopedia, edited by Geoffrey W. Bromiley (Michigan: William B. Eerdmans Publishing Company, 1986) , 330.

భూమి మీద ఉన్న అన్ని కుటుంబాలకు ఆశీర్వాదానికి మధ్యవర్తిగా ఉంటాడనే వాగ్దానం (ఆది. 12:3), అలాగే సమస్త జనములను పరిపాలించే మెస్సీయ రాజదండం యాకోబు కుమారుడైన యూదా ద్వారా కలుగుతుందనే వాగ్దానం (ఆది. 49:10), మోషే కాలంలో యూదేతరుడైన బిలాము ప్రవక్త ద్వారా దేవుడు యాకోబు నుండి నక్షత్రం, ఇశ్రాయేలు నుండి రాజదండం ఉద్భవించునని వాగ్దానం చేశాడు (సంఖ్యా. 24:17).

ఈ విధంగా, మెస్సీయ పంచగ్రంథంలో "స్త్రీ సంతానం (*zera - offspring*)", 'నక్షత్రం', 'రాజదండం' మరియు 'రాజు' అనే వివిధ పేర్లతో పేర్కొనబడ్డాడు.[7]

## 2.2. ప్రవక్తల పుస్తకములు మరియు కీర్తనల గ్రంథము నందలి మెస్సీయను గూర్చిన వాగ్దానము

ప్రాచీన ఇశ్రాయేలు రాజుల కాలం నుండి దావీదు పరిపాలన కాలం వరకు, ప్రవక్తల గ్రంథాలు మెస్సీయ గురించి వివరించాయి. ఈ గ్రంథాల ప్రకారం మెస్సీయ ఒక రాజుగా, దేవుని అభిషిక్తునిగా (1 సమూ. 2:10) ఉంటాడు. దావీదు గోత్రము నుండి రాబోయే ఈ మెస్సీయ ఇశ్రాయేలీయులకు నిరంతరం రాజై ఉంటాడు మరియు ఆయన సింహాసనం నిత్యం ఉంటుందని వ్రాయబడింది (2 సమూ. 7:14,16).

క్రీ.పూ. 8వ శతాబ్దం నాటి ప్రవక్తల గ్రంథాలలో, రాబోయే మెస్సీయ పడిపోయిన దావీదు గుడారాన్ని లేవనెత్తుతాడని (ఆమోసు 9:11-15), ఇశ్రాయేలీయులను ఏలబోయే రక్షకుడు బెత్లహేము ఎఫ్రాతా నుండి వస్తాడని (మీకా 5:2), దేవుని కుమారుడు ఒక శిశువుగా జన్మిస్తాడు మరియు ఆయన రాజ్యం శాశ్వతంగా ఉంటుందని (యెషయా 9:6,7) చెప్పబడింది. అంతేకాకుండా, యెహోవా అభిషిక్తుడు చీకటిలో ఉన్న ఇశ్రాయేలీయులకు మరియు అన్యజనులకు వెలుగై ఉంటాడని (యెషయా 42:6) వ్రాయబడింది. మరోవైపు, మెస్సీయ సేవకునిగా హింసింపబడి, ప్రజలను విమోచించడానికి మరణిస్తాడని కూడా వ్రాయబడినది (యెషయా 42:1-4; 49:1-6; 50:4-11, 52:13-53:12)[8].

ఈ ప్రవచనాలు మెస్సీయ గురించి ఒక స్పష్టమైన చిత్రాన్ని అందిస్తాయి. ఆయన ఒక రాజు, దేవుని అభిషిక్తుడు, దావీదు వంశస్థుడు, ఇశ్రాయేలీయుల రక్షకుడు మరియు సర్వలోకానికి వెలుగు. అంతేకాకుండా, ఆయన ప్రజలను విమోచించేందుకు తన ప్రాణాన్ని అర్పిస్తాడని ఈ ప్రవచనాలు తెలియజేస్తున్నాయి.

కీర్తన గ్రంథంలో మెస్సీయ సీయోనులో రాజుగా (కీర్తన 2:6), యెహోవా కుడి పార్శ్వమున కూర్చున్న ప్రభువుగా (110:1)[9], ఇశ్రాయేలీయులచేత తిరస్కరించబడినవానిగా (118:22), అన్యాయపు తీర్పు తీర్చబడి, శ్రమపడి, మరణించినవానిగా (22), పునరుత్థానుడైన దేవుని పరిశుద్ధునిగా (16:10), నీతిని బట్టియు, శ్రమనొందిన వారికీ న్యాయం తీర్చువానిగా (72), పడిపోయిన సీయోనును తిరిగి నిర్మించువానిగా (102:14) చూపబడ్డాడు[10].

## 2.3. మాధ్యమిక కాలము (Intertestamental Period) నాటి మెస్సియాను గూర్చిన నిరీక్షణ

క్రీస్తు పూర్వం 166లో వ్రాయబడిన దానియేలు గ్రంథంతో పాత నిబంధన ముగించబడినది. యేసుక్రీస్తు జననంతో క్రొత్త నిబంధన ప్రారంభించబడినది. ఈ రెండింటి మధ్య ఉన్న 200 సంవత్సరాల కాలము "మాధ్యమిక కాలము" (Intertestamental Period) గా పరిగణించబడింది.

ఈ కాలంలో యూదా సమాజంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. యూదులు సద్దుకయ్యులు, పరిసయ్యులు, హసిదీయులు, ఎస్సేనీయులు, కుమ్రాన్ సమాజం, జెలోతీయులు వంటి వివిధ శాఖలుగా విభజించబడ్డారు. ఈ కాలంలో యూదులలో మెస్సీయను గూర్చిన భావన విస్తృతంగా ఏర్పడింది.

మాధ్యమిక కాలము నాటి పుస్తకాలైన 1 ఇనాక్ (I Enoch), సొలొమోను కీర్తనలు (The Psalms of Solomon), కుమ్రాన్ స్క్రోల్స్ (The Qumran Scrolls), పన్నెండు మూలపురుషుల నిబంధనలు (The Testaments of the Twelve Patriarchs), బారూకు యొక్క సిరియాక్ అపోకలిప్స్ (The Syriac Apocalypse of

7. Walter C. Kaiser, The Messiah in the Old Testament (Grand Rapids: Zondervan Publishing House, 1995),
8. Walter C. Kaiser, The Messiah in the Old Testament.,
9. Helmer Ringgren, The Messiah in the Old Testament (London: SCM Press Ltd, 1961), 15.
10. O. A. Piper, "MESSIAH" in The International Standard Bible Encyclopedia, edited by Geoffrey W. Bromiley., 330.

Baruch) వంటి గ్రంథాల్లో మెస్సీయ గురించి వివిధ రీతుల్లో వివరించబడింది.

1 ఇనాక్ గ్రంథంలో మెస్సియాను పరలోక సంబంధమైన విమోచకుడు, దేవుని కుమారుడు, పరలోకపు మనుష్యకుమారుడు, ముందుగా ఉనికి గలవాడు, ఆది నుండి దేవునితో ఉన్నవాడు, దావీదు వంశపు రాజు, యెహోవా సేవకుడు, ఏర్పరచబడిన వారికి అన్నిటిని బయలుపరుచువాడు, లోకమునకు తీర్పుతీర్చి, నీతిమంతులకు విజేతగా ఉండి వారి శత్రువులను నాశనం చేయువాడు అని వర్ణించారు (48:8-10).

సొలొమోను కీర్తనల గ్రంథంలో మెస్సీయ దేవుని అభిషిక్తుడు (18:5,7), ఒక ఆదర్శ వంతమైన దావీదు కుమారుడు, రాజుగా దేవుని ప్రజలను విమోచిస్తాడు అని చెప్పబడింది. ఈయన పవిత్రతతో దేవునికి విధేయుడై, వివేకము గలవాడై ప్రభువును సేవిస్తాడు. ఈయన సింహాసనం శాశ్వతంగా ఉంటుందని వ్రాయబడింది[11].

కుమ్రాన్ స్క్రోల్స్‌లో మెస్సీయను నీతి గల బోధకుడుగా పేర్కొన్నారు. ఈయన కుమ్రాన్ సమాజానికి ధర్మ శాస్త్రాన్ని బోధించి, వారిని నీతిమార్గంలో నడిపిస్తాడని వ్రాయబడింది[12].

పన్నెండు మూలపురుషుల నిబంధనల పుస్తకంలో మెస్సీయను 'దైవిక విమోచనకు కారకుడు' గా పేర్కొన్నారు.

దానియేలు గ్రంథంలో మెస్సీయ మేఘారూఢు డైన మనుష్యకుమారుడుగా పేర్కొన బడ్డాడు (7:13)[13].

బారూకు యొక్క సిరియాక్ అపోకలిప్స్ పుస్తకంలో మెస్సీయ దేవుని అభిషిక్తుడు, అంత్యదినాల్లో తిరిగి మహిమలో ప్రత్యక్షపడతాడని వ్రాయబడింది (2 బారూకు 29:2-30)[14].

ఈ విధంగా, మాధ్యమిక కాలము నాటి పుస్తకాలలో మెస్సీయ గురించి వివిధ కోణాల నుండి వివరించడం ద్వారా యూదులు ఆయన రాక కోసం ఎదురు చూస్తూ ఆయన విమోచన, సామ్రాజ్యం మరియు నీతియుతమైన ప్రపంచాన్ని ఏర్పరచడం వంటి అంశాలపై ఆశలు పెంచుకున్నారని తెలుస్తుంది.

### 3. నూతన నిబంధన యందు మెస్సీయ బిరుదులు

నూతన నిబంధనలో యేసుకు అనేక బిరుదులు ఇవ్వబడ్డాయి. వాటిలో దేవుని అభిషిక్తుడు, మెస్సీయ, మరియు క్రిస్టోస్ (*Christos*) ముఖ్యమైనవి. యేసు అభిషేకమునకు గ్రీకు భాషలో 'క్రిస్టోస్' అనే పదం వాడబడింది. కానీ, 1 యోహాను 2:20,27 వచనాలలో పరిశుద్ధుని అభిషేకము పొందిన విశ్వాసుల అభిషేకమునకు 'కరిజ్మా' (*Charisma*) అనే గ్రీకు పదం వాడబడింది.

యేసును గ్రీకు భాష మాట్లాడే యూదులు మెస్సీయగా పిలిచేవారు. అపొస్తలులు కూడా ఆయనను మెస్సీయ అని పిలిచారు. సమదృక్పద (మార్కు, మత్తయి, లూకా) సువార్తల యందు యేసు "మనుష్య కుమారుడు" గా పిలువబడ్డాడు (మార్కు 10:47, 15:18; మత్తయి 9:27). అపొస్తలుడైన పౌలు యేసును 'కురియోస్' అని పిలిచాడు. 'కురియోస్' అనగా 'ప్రభువు' అని అర్థం.

అపొస్తలులు మరియు ఆదిమ క్రైస్తవ సంఘం యేసు దేవుని వలన పంపబడిన మెస్సీయ అని లేఖనాల ఆధారములు చూపించి ప్రకటించారు. వారు యేసును దేవుని అభిషిక్తుడుగా గుర్తించి, ఆయన ద్వారా దేవుడు ప్రజలకు రక్షణను అందించాడని ప్రకటించారు.

పాత నిబంధన యందు ప్రవక్తలు మెస్సీయ అనే దైవిక రక్షకుడు భూమిపైకి రాబోతున్నాడని ప్రకటించినారు. ఈ ప్రవచనాలు యేసుక్రీస్తు జన్మ, జీవితం మరియు పరిచర్యల ద్వారా నెరవేర్చబడినాయి.

మత్తయి 2:1-6, లూకా 2:4 మరియు మీకా 5:2 వంటి వచనాలు యేసు బెత్లహేములో జన్మించాడని స్పష్టం చేస్తాయి. ఆయన దావీదు వంశానికి చెందినవాడు, అలాగే మృతులలో నుండి లేచుట వలన దేవుని కుమారుడై యుండెనని రోమా

11. Marinus De Jonge, "MESSIAH" in The Anchor Bible Dictionary vol. 4 edited by David Noel Freedman (New York: Doubleday, 1992), 786.
12. E.J. Brill Leiden, The People of the Dead Sea Scroll: Their writings, Beliefs and practices (New York: Koln, 1995), 53.
13. Darrell L. Block, "The Function of Scripture in Mark 15: 1-39", in Biblical Interpretation in Early Christian Gospel vol. 3, Edited by Thomas R. Hatina (New York: T & T Clark International Continuum Imprint, 2006), 2021. 20,21.
14. O. A. Piper, "MESSIAH" in The International Standard Bible Encyclopedia, edited by Geoffrey W. Bromiley., 333.

1:3; యెషయా 7:14, 9:6; కీర్తన 16:10 వంటి వచనాలు చెబుతున్నాయి.

గలతీయులకు రాసిన పత్రికలో పౌలు క్రీస్తును "అబ్రహాము సంతానం" (zera - offspring) గానూ, "స్త్రీ సంతానం" గానూ పేర్కొన్నాడు (గలతీ 3:16; ఆదికాండం 3:15, 12:3). ఇది ఆదికాండంలో చెప్పబడిన మెస్సీయను గూర్చిన వాగ్దానం యొక్క నెరవేర్పు. యేసు స్త్రీ యందు పుట్టి ధర్మశాస్త్రానికి లోబడినవారిని విడిపించుటకు ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను (గలతీ 4:6; యెషయా 53).

యేసు కేవలం మానవుడు మాత్రమే కాదు, ఆయన ఆది నుండి దేవునితో ఉన్నవాడు, దేవుని కుమారుడు, మరియు దేవుని అభిషిక్తుడు (యోహాను 1:1-2; 1 ఇనాక్ 48:8-10). మత్తయి 26:64 మరియు దానియేలు 7:13 లలో చెప్పబడినట్లుగా యేసు మనుష్య కుమారుడుగా దేవుని కుడిపార్శ్వమున కూర్చుని, ఆకాశ మేఘాలపై వచ్చి రాజ్యం స్థాపించ బోతున్నాడు.

**ముగింపు**

పాత నిబంధన మరియు మాధ్యమిక కాలము నాటి పుస్తకాలలో మెస్సీయను గూర్చి చెప్పబడిన వాగ్దానాలు యేసుక్రీస్తు జననం, జీవితం మరియు పరిచర్యల ద్వారా నెరవేర్చబడినవి. ఈ వాగ్దానాలు దేవుని దివ్య సంకల్పం మరియు మానవాళిని రక్షించాలనే ఆయన అపారమైన ప్రేమకు నిదర్శనాలు. యేసుక్రీస్తు జననం యాదృచ్ఛిక సంఘటన కాదు, అది ఒక దైవిక సంఘటన, దేవుని రక్షణ ప్రణాళికలో ఒక కీలకమైన పాత్ర పోషించిన ఒక అద్భుతమైన క్షణం.

ఆయన జననం అనేది మానవ చరిత్రలో ఒక మలుపు, ఒక కొత్త యుగానికి ప్రారంభం. దేవుని ప్రేమ మరియు కరుణ మానవాళిని చేరిన ఒక అపురూపమైన క్షణం. యేసుక్రీస్తు మానవజాతిని రక్షించడానికి, పాపం నుండి విముక్తి కలిగించడానికి మరియు వారితో సన్నిహిత సంబంధం ఏర్పరచు కోవడానికి భూమిపైకి వచ్చాడు.

యేసుక్రీస్తు జననం ద్వారా, దేవుని వాగ్దానాలు నెరవేరడమే కాదు, మానవజాతికి ఒక కొత్త ఆశాకిరణం ఉదయించింది. ఆయన జీవితం మరియు బోధనల ద్వారా, మనం దేవుని గురించి, ఆయన ప్రేమ గురించి మరియు మన జీవిత పరమార్థం గురించి తెలుసుకోవచ్చు.

## Bibliography


1. Block, Darrell L. "The Function of Scripture in Mark 15: 1-39", in Biblical Interpretation in Early Christian Gospel vol. 3, Edited by Thomas R. Hatina, New York: T & T Clark International Continuum Imprint, 2006.
2. Hobson, George. Imago Dei: Man/Woman Creation in the Image of God: Implications for Theology, Pasoral Care, Eucharist, Apologetics, Aesthetics, Eugene: Wipf and Stock Publishers, 2019.
3. Leiden, E.J. Brill. The People of the Dead Sea Scroll: Their writings, Beliefs and practices New York: Koln, 1995
4. Luther, Martin Lectures on Genesis: Chapters 1-5, Saint Louis: Concordia, 1958.
5. Marinus De Jonge. "MESSIAH" in The Anchor Bible Dictionary vol. 4 edited by David Noel Freedman, New York: Doubleday, 1992.
6. Payton, James R. Jr. Irenaeus on the Christian Faith: A Condensation of Against Heresies Eugene: Pickwick, 2011.
7. Piper, O. A. "MESSIAH" in The International Standard Bible Encyclopedia, edited by Geoffrey W. Bromiley, Michigan: William B. Eerdmans Publishing Company, 1986.
8. Ringgren, Helmer. The Messiah in the Old Testament, London: SCM Press Ltd, 1961.
9. Walter C. Kaiser. The Messiah in the Old Testament, Grand Rapids: Zondervan Publishing House, 1995.
10. Wenham, Gordon "Genesis 1-15 vol 1" in Word Biblical Commentary, Texas: Word Books, 1987.



**- రెవ. సి. హెచ్. షద్రక్,**

**ప్రొఫెసర్, పాత నిబంధన మరియు హీబ్రూ.**

ప్రస్తుతం హైదరాబాద్ లోని ఎసిటిసి (ACTC) క్యాంపస్‌లో నివసిస్తున్నారు. గతంలో వీరు నల్గొండలో మొదటి ఇయు సభ్యునిగా ఉండి, ఇజియఫ్ సభ్యుడిగా కొనసాగినారు.



# యేసుక్రీస్తు జన్మదినం
## సకల జనుల సంబరం

### ప్రాచీన కాలం నుండి వర్తమానం వరకు

**దా**దాపు 20–30 కోట్ల అప్పటి జనాభా నుండి ఇప్పటి 820 కోట్ల ప్రజల వరకు, ప్రతి సంవత్సరం ప్రపంచమంతా సంతోషంతో జరుపుకునే పర్వదినం యేసుక్రీస్తు జన్మదినం – క్రిస్మస్.

ఆయా దేశాల బహుళ భాషలు మరియు భిన్న సంస్కృతులకు చెందిన ప్రజలు క్రీస్తు పుట్టుకను సంబరపడటానికి కారణం కేవలం దేవుడు మానవాతారిగా పశువుల పాకలో కన్య మరియకు పుట్టడమే. ఈ పర్వదినం వెనుకాల ఉన్న ఆధ్యాత్మిక, సామాజిక, సాంస్కృతిక అంశాలు అనేకం ఉన్నాయి.

### ఏ) యేసుక్రీస్తు రాక: ఒక దీవెన

ఆయన రాక విశ్వానికి ప్రేమ (యోహాను 3:16), సంతోషం (లూకా 2:10), సమాధానం (లూకా 2:14), రక్షణ (లూకా 19:10), నిరీక్షణ (యెషయా 9:6), వెలుగు (యోహాను 8:12) మరియు అన్నింటికంటే మించి ఆయన సన్నిధినే (మత్తయి 1:23) తీసుకురావడం వల్లనే.

యేసుక్రీస్తు పుట్టుక ఈ దీవెనలన్నింటికంటే మానవులందరికీ అవసరమైన విమోచన ప్రణాళికకు నాంది పలికింది.

### బి) మెస్సీయ కోసం ఎదురుచూపు

దీని కోసమే యేసుక్రీస్తు పుట్టినప్పటి తరంలోని వారు అప్పటి సామాజిక, రాజకీయ మరియు ఆత్మీయ పరిస్థితులను బట్టి "మెస్సీయ" (రక్షకుడు) జన్మిస్తాడని ఎంతో ఆశతో ఎదురు చూస్తూ ఉండేవారు.

### సి) వైవిధ్యమైన ప్రపంచం, పెరుగుతున్న సవాళ్లు

ప్రపంచ జనాభా పెరుగుదలతో పాటు, ప్రపంచం విస్తరించి, ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నది. అయితే, ఈ వృద్ధితో పాటు ప్రజల సామాజిక, రాజకీయ మరియు ఆధ్యాత్మిక అవసరాల మధ్య విభేదాలు కూడా పెరుగుతున్నాయి. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి నమ్మకాలు, సంస్కృతులు అన్నీ విభిన్నంగా ఉన్నాయి. ఈ విభేదాల కారణంగా, ప్రపంచంలో అశాంతి, అసమానతలు, మరియు సంఘర్షణలు పెరుగుతున్నాయి.

### డి) సమస్యలకు నిజమైన పరిష్కారం

ఈ వైవిధ్యమైన అవసరాలు, పెరుగుతున్న

సవాళ్ళకు నిజమైన పరిష్కారం ఏమిటి? వీటన్నింటికీ సరైన మరియు శాశ్వతమైన పరిష్కారం పాపంలేని యేసుక్రీస్తు ప్రభుని పవిత్ర జన్మ. ఆయన ప్రేమ, కరుణ, మరియు క్షమాపణ ద్వారా మానవజాతిని రక్షించడానికి వచ్చారు. యేసుక్రీస్తు ప్రభువు బోధించిన ప్రేమ, క్షమాపణ, మరియు సమన్వయం ప్రపంచంలోని అన్ని వర్గాల ప్రజలకు శాంతి, సామరస్యం మరియు సంతోషం తీసుకురాగలవు.

### ఇ) యేసు జననం: ఒక అనితరసాధ్యమైన సంఘటన

ఆయన అసమానమైన, అసాధారణమైన పుట్టుక ఎంత సామాన్యంగా జరిగినప్పటికీ, విశ్వవ్యాప్తంగా తరతరాలకు, భూత, భవిష్యత్, వర్తమాన కాలాలకు తగిన మార్పుకు నాంది పలికింది. దేవుడైన యేసు మానవునిగా ఈ లోకంలో పుట్టినట్లే, ప్రతి మానవ హృదయంలో ఆ నిజమైన దేవుడు నివసించడమే యేసుక్రీస్తు మానవ జన్మ యొక్క అర్థం, పరమార్థం.

### ఎఫ్) క్రిస్మస్: ఒక సార్వత్రిక సందేశం

యేసుక్రీస్తు జననం ఆధ్యాత్మిక మరియు చారిత్రాత్మక అవసరమే కాకుండా ఒక అనితరసాధ్యమైన సంఘటన. ప్రపంచవ్యాప్తంగా వివిధ సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ, యేసుక్రీస్తు జననం మరియు ఆయన పుట్టుకతో వచ్చిన సందేశం ప్రతి మనుష్యుడు సార్వత్రికంగా ఎదుర్కొనే ప్రతి కష్టానికి, సమస్యకూ పరిష్కారం సూచిస్తుంది. ప్రపంచ ఆచారాలన్నీ భిన్నమైనప్పటికీ, యేసు పుట్టుక క్రిస్మస్ పండుగను ఉత్సాహంగా జరుపుకోవడంలో ఏకత్వం కనిపిస్తుంది.

ఇది కేవలం ఒక మతపరమైన సంఘటన కాదు. అది మనలందరినీ అసత్యం నుండి సత్యం వైపు, అజ్ఞానం నుండి జ్ఞానం వైపు, మరణం నుండి జీవం వైపు నడిపించే ఒక సార్వత్రిక పిలుపు.

## క్రిస్మస్: నిరీక్షణ, ప్రేమ, ఆనందం

క్రిస్మస్ పండుగ, ప్రతి ఏటా జరుపుకునే ఒక సందర్భం మాత్రమే కాదు, మానవజాతికి యేసుక్రీస్తు అందించిన నిరీక్షణ, ప్రేమ, ఆనందాలను గుర్తుచేసుకునే పవిత్ర దినం. ఈ పండుగ యొక్క నిజమైన అర్థాన్ని అర్థం చేసుకోవడం, మరియు ఆ మూల విలువలను మన జీవితాలలో అమలు చేసుకోవడం చాలా ముఖ్యం.

### ఏ) నిరీక్షణ: భవిష్యత్తుపై ఆశాకిరణం

యేసుక్రీస్తు జననం మానవాళికి పాపం, అజ్ఞానం నుండి విముక్తిని మాత్రమే కాక, భవిష్యత్తుకు నమ్మకాన్ని కూడా ఇస్తుంది. భవిష్యత్తు గురించి ఆశ కలిగి ఉండడం మనకందరికీ యేసు జననం ఇచ్చిన అమూల్యమైన వరం. దేవుడే మానవుడై రక్షకుడుగా పుట్టడం అనేది భవిష్యత్తుపై మనకున్న నిరీక్షణకు ఆధారం.

* **యేసుక్రీస్తు భారం వహించడం:** రాజ్య భారాన్ని, ప్రభుత్వాన్ని కూడా తన భుజాన వేసుకున్నాడు యేసుక్రీస్తు (యెషయా 9:6). దీని ద్వారా శాంతి నెలకొల్పబడి, సంతోషం, సమాధానాలు విస్తరిస్తాయి.
* **నిత్యజీవంపై ఆశ:** మనుషులందరి పాపములన్నింటినీ యేసుక్రీస్తు క్షమించి, నరకం నుండి తప్పించి, నిత్యజీవమైన స్వర్గానికి చేరుస్తాడన్నది అన్నింటికంటే గొప్ప నిరీక్షణ. ఈ చివరి దినాల్లో నెమ్మది లేని, గందరగోళమైన జీవితాన్ని జీవిస్తున్న వారికి క్రిస్మస్ ద్వారా మనం నిరీక్షణను అందించాలి.

### బి) ప్రేమ: నిస్వార్థమైన మరియు సర్వజనహితమైన బహుమానం

యేసుక్రీస్తు చూపిన, అవలంబించిన, ఆచరించిన ప్రేమ నిస్వార్థమైనది, నిరంతర సేవాభావంతో నిండినది మరియు త్యాగపూరితమైనది. అది కేవలం వ్యక్తిగత ప్రేమ మాత్రమే కాదు, ఎంతో విస్తృతమైనది మరియు సర్వజనహితమైనది. ప్రపంచ సమాజానికి ఆయన అందించిన ఒక అమూల్యమైన బహుమానం అని చెప్పవచ్చు.

* **ప్రేమ యొక్క మూలం:** యేసు పుట్టుకలోనే ప్రేమ ఒక ముఖ్యమైన మూలవిషయంగా ఇమిడి ఉంది. ఆయన జీవించిన విధానం, చూపించిన ప్రేమ, కరుణ మరియు సేవలు ప్రతిబింబిస్తూ మనకు నేర్పుతూ ఉంటాయి.

* **ప్రేమ బోధన:** "నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించు" (మత్తయి 22:39) అన్న యేసుక్రీస్తు బోధ, ఆయన ప్రత్యేకమైన ప్రేమకు ఒక స్లోగన్‌గా, బ్రాండ్‌గా, తరతరాలకు చెరుగని చిరునామాగా నిలుస్తోంది.
* **ప్రేమను ప్రతిబింబించడం:** మనం ఇతరుల ను గౌరవించడం, వారిని క్షమించడం మరియు సహాయపడడం ద్వారా యేసు ప్రేమను మనం ప్రతిబింబిస్తున్నాం. ఈ ప్రేమను మనం ఇతరులకు కూడా అందించాలి.

**సి) ఆనందం: పంచుకునే సంతోషం**

యేసుక్రీస్తు పుట్టడం వలన ప్రపంచంలో కలిగిన ఆనందం అనుభవించదగినది కానీ మాటలతో వర్ణించలేనిది. యేసుక్రీస్తు అందించిన ఆనందం మరెవ్వరూ ఇవ్వలేనిది.

* **సేవ ద్వారా ఆనందం:** "నా మాటలు మీలో ఉంటే మీ ఆనందం పరిపూర్ణమవుతుంది" (యోహాను 15:11) అని చెప్పిన యేసుక్రీస్తు, తాను అందించిన ఆ నిజమైన ఆనందాన్ని మనం ఇతరులకు అందించాలని కోరుకుంటున్నాడు. ఈ ఆనందాన్ని సేవ మరియు దాతృత్వం ద్వారా మన జీవితంలో ఎదురయ్యే ప్రతి ఒక్కరికీ పంచడం ద్వారా, వారిలో రక్షణ మరియు ఆత్మీయ ఎదుగుదలకు కృషి చేయాలి.
* **పంచుకునే ఆనందం:** యేసుక్రీస్తు జననం ప్రతి హృదయాన్ని ఆనందంతో నింపడమే కాకుండా, మానవులందరూ పరస్పరం పంచుకునే సంతోషాన్ని కూడా సూచిస్తుంది. యేసుక్రీస్తు పుట్టినప్పుడు ఆకాశంలో దేవదూతలు చేసిన కీర్తనల ఆనందం మన జీవితాల్లోనే కాకుండా ఇతరులకూ పంచాలి. తద్వారా వారు కూడా క్రీస్తు పుట్టుక ఆనందాన్ని అనుభవించాలి.

యేసుక్రీస్తు పుట్టుక మానవ ప్రమేయంతో కాక దైవ ప్రేరణతో సంభవించింది. ఆయన జననం మరియు జీవన విలువలు భిన్న సంస్కృతుల మానవ ఐక్యతకు దోహదం చేశాయి. ఆయన పంచి ఇచ్చిన ప్రేమ, ఆనందం మరియు నిరీక్షణలను మనం ఇతరులతో పంచుకోవడం ద్వారా, యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగ యొక్క నిజమైన అర్థాన్ని అందరికీ అందిద్దాం!

**ముగింపు**

యేసుక్రీస్తు జన్మదినంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ, ఆయన నేర్పించిన విలువల ను గుర్తు చేసుకునే, ప్రేమ, సామరస్యాన్ని పంచుకునే అవకాశాన్ని అందిస్తుంది. కానీ, ఈ ఉత్సాహం మధ్య, ఆయన పుట్టుక వెనుక ఉన్న నిజమైన ఉద్దేశం, లక్ష్యం గురించి మనం ఎంత మేరకు గ్రహిస్తున్నామో ఆలోచించడం అవసరం.

యేసుక్రీస్తు, మానవాళిని ప్రేమించి, తన ప్రాణాన్ని అర్పించిన వ్యక్తి. ఆయన నేర్పించిన విలువలు – ప్రేమ, కరుణ, క్షమాపణ, సేవ – మన జీవితాలలో అమలు చేసుకోవడం చాలా ముఖ్యం. క్రిస్మస్‌ను కేవలం బహు మతులు, పండుగలు, సందడిగా మాత్రమే కాకుండా, ఈ విలువలను మన జీవితాలలో పాటించి, వాటిని ప్రతిబింబించేలా జరుపు కోవాలి.

మనం వేర్వేరు నేపథ్యాల నుండి వచ్చి ఉండవచ్చు, మనలో విభిన్న ఆలోచనలు ఉండవచ్చు. కానీ, యేసుక్రీస్తు నేర్పించిన ప్రేమ, క్షమాపణ వంటి విలువలు మనలందరినీ ఒక్కటిగా కలుపుతాయి. ఈ పండుగ సందర్భంగా, మన విభిన్నతలన్నింటినీ ప్రక్కన పెట్టి, దేవుడు యేసుక్రీస్తు ద్వారా అందించిన ప్రేమానందాన్ని అనుభవిస్తూ, ఇతరులకు అందిస్తూ ఆయనకు మరింత దగ్గరవుదాం. దూరంగా వున్న తోటి ప్రజలను దేవునికి దగ్గరగా చేద్దాం!!

**– రాజేష్ బాబు గుడిపల్లె,**
**అగ్రికల్చర్ యూనివర్శిటీ జోన్, రంగారెడ్డి**
(వీరు ఎస్‌విపి నేషనల్ పోలీస్ అకాడమీలో పని చేస్తున్నారు)

# The Life and Ministry of Mr. Amar Dev Prasad and Mrs. Olivia Benjamin

Hai Anna and Akka. We are deeply grateful for your willingness to share your journey of faith with us. Your home in Kazipet has become a beacon of God's love, a place where many have experienced His grace. Could you begin by sharing how your relationship with the Lord first blossomed?

**Amar and Olivia:** Sure

**VV: Anna, let's begin with your own walk with the Lord. Can you share your initial encounter with Jesus?**

**Amar Dev Prasad:** My journey with Jesus Christ began in 1966, when I accepted Him as my personal Saviour and Lord during a youth camp organized by the India Mission Church even before I was introduced to UESI. This camp was led by Bro. G. John.

Unfortunately, I backslid from my faith for about four years. However, God's mercy and love are boundless. In another youth camp conducted by India Mission at Cherial near Jangaon, I was revived, and my heart was rekindled with a renewed passion for my faith. This played a pivotal role in strengthening my foundation in Christ.



**VV: How did your faith continue to blossom and grow in knowledge?**

**Amar Dev Prasad:** Between 1970 and 1971, I had the privilege of attending Group Bible Study (GBS) led by Mr. Michael Pratap Singh, an assistant professor at NIT (then REC). I also benefited greatly from the teachings of Bro. Bob Crow during a couple of one-day retreats organized by EU Warangal. Subsequently, I moved to Hyderabad, where I continued my spiritual journey by attending EU meetings at George's Grammar School from 1971 to 1974 while pursuing my B.Sc.

**VV: You've been deeply involved in the EU ministry. Could you tell us more about that experience?**

**Amar Dev Prasad:** After graduating, I returned to Warangal and became

actively involved in the EU ministry. I was very much strengthened by the Bible studies conducted by Uncle G. Deva Paul, a professor at NIT. Since 1974, I've dedicated myself to the EU ministry, serving in various capacities at both the local and state levels.

**VV: What specifically drew you to the EU's approach to Bible study?**

**Amar Dev Prasad:** One aspect that profoundly impressed me was the faithful and straightforward exposition of Scriptures. The teaching was devoid of unnecessary narratives or embellishments, focusing purely on God's Word. This simplicity and clarity struck a chord within me.

**VV: Through the years, you have faced challenges. How has your faith endured, and how have you maintained your testimony?**

**Amar Dev Prasad:** The Lord, in His boundless grace, has enabled me to persevere in this ministry until today. While I acknowledge that my efforts are not always powerful or impactful, I have consistently endeavored to stand firm in my faith, particularly during challenging times in my professional life. I believe I have upheld my testimony to God's glory.

Moreover, I have striven to balance my responsibilities towards my parents and my beloved wife, Olivia, and I am grateful for her continued support. As a family, we have stood strong for the Lord through the stress and strain of married life. We've witnessed the Lord's faithfulness in various aspects of our lives, including professional, social, and familial spheres.

**VV: What message would you impart to the younger generation, particularly concerning their spiritual growth?**

**Amar Dev Prasad:** To the younger generation, I urge them to cultivate a deep relationship with the Lord through consistent prayer and a diligent study of God's Word. It is imperative to apply these divine teachings to every aspect of daily life—personal, family, social, and professional. This will lead to a fulfilling and meaningful existence guided by God's righteous principles.

**VV: Akka, you were raised in a Christian home. How did that environment shape your faith journey?**

**Olivia Benjamin:** I was born and raised in a family of believing parents. My childhood was nurtured by regular Bible reading and the teachings of my parents and God's faithful servants. Attending a Christian mission school laid a strong spiritual foundation. While I had this Christian upbringing, I didn't initially surrender my heart to Jesus personally.

**VV: Could you share the moment when you accepted Jesus as your Savior and Lord?**

**Olivia Benjamin:** It was in 1975, while alone in my house, that I encountered His love through reading the biography of Hudson Taylor, and I accepted Jesus Christ as my personal Saviour. Later, during my third year of B.Sc. Nursing at CMC Vellore, I committed my life to the Lordship of my Saviour. From that point onward, I resolved to steadfastly follow the Lord in every aspect of my life.

**VV: How did you become involved with the Evangelical Graduates Fellowship (EGF) and, ultimately, UESI?**

**Olivia Benjamin:** In 1980, I came to know EGF and started attending their meetings while completing my internship at CMC Vellore. I also attended the Brethren Assembly in Vellore. After my internship, I moved to Warangal to fulfill a bond agreement. Mr. Vincent S. Isaac, a superintendent engineer and the founder and elder of the Brethren Assembly in Vellore, suggested I meet Uncle Dev Paul in Warangal. Upon arriving in Warangal, I became actively involved in EGF since 1981. In 1983, I married Mr. Amar Dev Prasad after seeking God's will and receiving my parents' approval.

**VV: Can you share how the UESI has impacted your life?**

**Olivia Benjamin:** UESI has been a true blessing, guiding me closer to God and shaping me into the person I am today. It's transformed my understanding of God's Word. Through its teachings, I've learned how to rightly divide the truth found in the Bible, allowing me to discern and grasp its profound wisdom.

Moreover, UESI has been instrumental in fostering a strong sense of Christian fellowship. The support, encouragement, and sweet bonds I've forged with fellow believers have been instrumental in my spiritual growth. I've also gained a deeper appreciation for the concept of interdenominational fellowship through UESI. It's taught me the significance of unity within the body of Christ, emphasizing that despite differences in our denominations, we are all united in our love for our Lord.

And finally, UESI has played a crucial role in helping me achieve a healthy balance in my life. It has enabled me to effectively manage the responsibilities of my family, professional career, and spiritual development, showing me how to prioritize each area in a way that honors God.

**VV: You've been actively involved in ministry for a significant period. Can you share about that?**

**Olivia Benjamin:** My involvement with the EGF and ministry in Warangal began in 1981. After getting a gov-

ernment job as a staff nurse in 1983 and later as a nursing tutor in 1984, I began leading Bible studies for girls at KUC and KMC in Warangal, as well as conducting Bible studies for Kazipet girls when needed. At that time, there were very few lady graduates available to lead Bible studies.

**VV: You worked in ENFI (Evangelical Nurses Fellowship of India). How did that come into the picture?**

**Olivia Benjamin:** In 2010, I felt a clear call from the Lord to dedicate myself to working with ENFI, which aligned with my profession as a nurse and my desire to serve. As a professional associate of UESI, ENFI provided another avenue for my ministry. It was a period of balancing both my commitments to EGF and ENFI, which presented its own set of challenges.

**VV: What has been the most rewarding aspect of your ministry?**

**Olivia Banjamin:** It fills my heart with joy to see how many of my nursing students, who attended Bible studies or retreats, have blossomed into leaders within ENFI. Even today, I encounter former students from my EU Bible studies, now married and working across Telangana and other regions. They are actively involved in spreading the Gospel, even if not directly through UESI. It's truly a blessing to witness their dedication and service to the Lord.

**VV: Your life has undoubtedly presented various challenges. Can you tell us about some of the pivotal moments that helped shape your faith?**

**Olivia Benjamin:** From the day I surrendered my life to Jesus as a third-year nursing student at CMC Vellore in 1979, I made a conscious decision to stand firm in my faith. Throughout my student years and professional life, from staff nurse to district nursing officer, the Holy Spirit guided me through His Word and His gentle promptings. I never compromised my Christian values, even when confronted with situations like bribery or pressure to deviate from professional ethics and punctuality while interacting with secular colleagues.

**VV: That must have been challenging in a professional setting. How did your colleagues react?**

**Olivia Benjamin:** Initially, there were misunderstandings and even some mistreatment. However, my colleagues eventually came to respect my stand for righteousness. The office staff, who initially had reservations, learned to appreciate my principles. I am profoundly grateful for the Lord's faithfulness throughout my 35+ years of government service, which blessed me beyond my expectations.

**VV: Your marriage also seems to have been a significant part of your journey.**

**Olivia Benjamin:** Yes, my marriage presented its own set of challenges. While my parents initially expressed hesitation, they eventually came to wholeheartedly support our union. Embracing my role as a believing daughter-in-law within a large family with four sisters-in-law required patience and understanding. I would like to explain in one phrase, "The Lord gave strength not to react to any kind of challenge/issues."

**VV: How did you manage the natural differences that arise within a family?**

**Olivia Benjamin:** Naturally, differing opinions stemmed from our diverse backgrounds, including geographical locations, family traditions, church background, upbringing, temperaments, and even dietary preferences. But the Lord helped us to bridge these gaps, fostering understanding and forgiveness.

We learned to avoid carrying grudges into the following day. While we are not perfect, living by biblical principles helped us to maintain unity.

**VV: What message would you offer to the younger generation?**


**Olivia Benjamin:** The present generation should understand that

1. Attend the EU/EGF fellowship for spiritual growth or initiate a fellowship wherever you are!
2. Loving and respecting the husband means loving his family too. Irrespective of the differences, hurt feelings, trust the Lord, pray for them, respect the laws, and be patient with his siblings based on the Biblical principles.
3. Follow the Biblical principles in every aspect of Christian life. For this, read the word of God, both OT and NT. Apply them as per God's command, not as per your convenience.
4. Be an active lady, whether single or married, because you are the crown of your family and husband.

I am not perfect. I am an outspoken person. I have my own flaws. But by the help of the Holy Spirit of God, God's word, and my husband, I am able to walk this path of faith. All glory to our Lord and Saviour Jesus Christ.

**VV: Thank you both for sharing your insights and experiences with us. It is truly inspiring to witness your commitment to the Lord and His work. May God bless your family and ministry.**

**(Amar Dev Prasad and Olivia Benjamin serve as a senior graduate family in Kazipet.)**



# విద్యార్థి పరిచర్యకై తెరవబడిన గృహాలు

'ఇల్లు' అనే పదం వినగానే మనకు ఎలాంటి భావనలు కలుగుతాయి? ప్రశాంతత, విశ్రాంతి, శరీరము మరియు మనసుకు ఉపశమనం లభించే ఒక ప్రదేశం అని అనిపిస్తుంది కదా? అవును, మన ఇల్లు మనకు ఒక సురక్షితమైన, ప్రేమతో నిండిన స్థలం. మరీ, మన ఇళ్ళు (గృహాలు) నిజంగా దేవుని ఆశీర్వాదాలతో నిండి ఉండాలంటే ఏమి చేయాలి? దేవుని వాక్యం ఏమి చెబుతుంది?

### నిపుణతగల నిర్మాణకుడు దేవుడే

కీర్తనలు 127:1 లో, "యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే" అని చెప్పబడింది. దీని అర్థం మన ఇంటికి డిజైనర్, నిర్మాత దేవుడే. మనం ఎంత అందంగా ఇంటిని నిర్మించినా, అలంకరించినా, దేవుని ప్రమేయం లేకుండా అది నిజమైన ఆనందాన్ని, సంతోషాన్ని ఇవ్వలేదు. మన జీవితాలను, ముఖ్యంగా మన గృహాల (కుటుంబాల) ను నిర్మించడానికి, బలపరచడానికి మరియు దీవెనకరం కావడానికి దేవుడే మూల కారణం.

### కుటుంబం దేవుని వాక్యానికి కేంద్రంగా ఉండాలి

సరళంగా చెప్పాలంటే, భార్యాభర్తలు తమ కుటుంబానికి క్రీస్తును కేంద్రంగా ఉంచుకుని దేవుని వాక్యాన్ని పాటిస్తూ దేవుని ప్రేమతో నిండిన జీవితాన్ని గడుపుతున్నప్పుడే గృహాలు దేవుని ఆశీర్వాదాలతో నిండి ఉంటాయి. దేవుని వాక్యంతో పోషించబడిన కుటుంబం, మన పిల్లలు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ ఆధ్యాత్మికంగా పెరగడానికి, పరిపక్వత చెందడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. దేవుని రాజ్యానికి భవిష్యత్ తరాలను సిద్ధం చేయడంలో ఇది ప్రముఖ పాత్ర పోషిస్తుంది.

ఉదాహరణకు, ప్రొఫెసర్ ఇనాక్ గారి ఇంట్లో, కొంతమంది కాలేజీ విద్యార్థులు కలిసి ఒక శుక్రవారం సాయంత్రం ఒక చిన్న ప్రార్థన గుంపుగా సమావేశమయ్యారు. అది యుఇయస్ఐ ఏర్పాటుకు పునాది అయింది. చాలా ఇయులు ఇలాంటి చిన్న సమూహాల ద్వారానే ప్రారంభమయ్యాయి.

### దేవుని పిలుపు

దేవుడు ప్రతి ఒక్కరినీ ఒక ప్రత్యేకమైన పని కోసం పిలుస్తాడు. ఆయన పిలుపును గ్రహించి, ఆయన ఇచ్చిన వరాలను ఉపయోగించి సేవ చేయడం మన విధి.

గ్రాడ్యుయేట్స్‌గా మరియు గ్రాడ్యుయేట్ కుటుంబముగా దేవుని పనిలో భాగమై కాలేజీ విద్యార్థులకు సేవ చేయడానికి పిలవబడ్డాం. మన గృహాలు శిష్యులనుగా తయారు చేసే కేంద్రాలుగా ఉపయోగపడాలని దేవుడు కోరుతున్నాడు. అంటే, మన గృహాలు క్రైస్తవ విలువలను నేర్పించడానికి,

ప్రేమను చూపించడానికి, విద్యార్థులతో కలిసి బైబిల్ అధ్యయనం చేయడానికి ఉపయోగపడాలి. దేవుడు గ్రాడ్యుయేట్ల గృహాలను విద్యార్థులకు ఆధ్యాత్మిక శిక్షణా కేంద్రాలుగా ఉపయోగించుకుంటాడు.

అంతేకాకుండా, దేవుని రాజ్యాన్ని విస్తరించడానికి విద్యార్థి పరిచర్య లేని కళాశాలల్లో కొత్త ఇయు సెల్స్‌ను ప్రారంభించడానికి మన గృహాలు సాధనాలుగా ఉండాలి.

## ఓపెన్ హోమ్: ప్రేమ, ఆతిథ్యం, ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదుగుదలకు నిలయం

### 1. ఓపెన్ హోమ్ అంటే ఏమిటి?

ఒక క్రైస్తవ కుటుంబంగా, మన గృహానికి విద్యార్థులను ప్రేమతో ఆహ్వానించి, వారి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఎదుగుదలకు సహాయపడే ఒక ప్రదేశంగా తెరిచి ఉంచడాన్ని ఓపెన్ హోమ్ (తెరవబడిన గృహం) అంటారు.

### 2. ఓపెన్ హోమ్‌లో ఏం జరుగుతుంది?

* విద్యార్థులు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉంటూ ఆత్మీయ సంబంధాలను ఏర్పరుచుకుంటారు.
* కుటుంబం ద్వారా, విద్యార్థులు యేసుక్రీస్తు ప్రేమను అనుభవిస్తారు.
* కుటుంబం దేవుని వాక్యాన్ని విద్యార్థులతో పంచుకుంటుంది. దీని ద్వారా విద్యార్థులు దేవుని గురించి మరిన్ని విషయాలు తెలుసుకొని, ఆయన మార్గాన్ని అనుసరించేలా ప్రోత్సాహం పొందుతారు.
* యేసుక్రీస్తును పోలిన నాయకులుగా తయారవడానికి విద్యార్థులు మార్గదర్శకత్వం పొందుతారు.
* విద్యార్థులు అనేక విషయాలను ముఖాముఖి నేర్చుకుంటారు.
* హాస్టల్స్ లేదా రూమ్స్‌లో ఉంటున్న విద్యార్థులకు ఇది రెండవ ఇల్లు లాంటిది. వారు తమ ఇంట్లో ఉన్నట్లుగా స్వేచ్ఛగా ఉండి దేవుని ప్రేమను అనుభవిస్తారు.
* కులం, జాతి, జెండర్, సంస్కృతి వంటి వాటిని బట్టి వివక్షత ఉండదు. అన్ని తరగతుల విద్యార్థులకు గ్రాడ్యుయేట్స్ గృహం తెరిచి ఉంటుంది.

### 3. ఇది భూమిపై ఒక మినీ పరలోకం

ఎందుకంటే,

* చాలా మంది విద్యార్థులు ఓపెన్ హోమ్స్‌లో దేవుని దగ్గరకు వచ్చి కొత్త జీవితాన్ని ప్రారంభిస్తారు.
* విద్యార్థులు విశ్వాసంలోను, ఆధ్యాత్మిక పరిపక్వతలో ఎదుగుతారు.
* విద్యార్థులు తమ చదువులలో మంచి ఫలితాలను సాధించడానికి చక్కటి గైడెన్స్ పొందుతారు.
* విద్యార్థులు తమ జీవితంతో దేవుని చిత్తాన్ని కనుగొని దానిని అనుసరించడం నేర్చుకుంటారు.

## ఓపెన్ హోమ్ గురించి సరియైన అవగాహన అవసరం

ఓపెన్ హోమ్ అంటే ఏమిటో మరియు దాని లక్ష్యం ఏమిటో తెలుసుకుందాం.

### 1. ఎవరి గృహమైనా ఓపెన్ హోమ్‌గా ఉండవచ్చు

ఇయు సీనియర్ అడ్వైజర్ గృహం మాత్రమే ఓపెన్ హోమ్‌గా ఉండనవసరం లేదు. గ్రాడ్యుయేట్స్, స్టాఫ్ కూడా తమ గృహాలను ఓపెన్ హోమ్‌గా మలచవచ్చు. దీని ద్వారా క్రైస్తవ ప్రేమను పంచి, ఇతరులను దేవుని వాక్యాన్ని తెలుసుకోవడానికి ప్రోత్సహించవచ్చు.

### 2. కేవలం బైబిల్ స్టడీస్‌కు మాత్రమే కాదు

గృహాలలో ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను నిర్వహించడం, రీసోర్స్ పర్సన్స్‌ను ఆహ్వానించడం, ఆతిథ్యమివ్వడమే కాదు వ్యక్తిగతంగా సరియైన శిక్షణ ఇవ్వడం, విద్యార్థులను మెంటారింగ్ చేయడానికి కూడా ఓపెన్ హోమ్స్ ఉపయోగపడతాయి.

### 3. ఆతిథ్యం మాత్రమే కాదు, ఆధ్యాత్మిక పోషణ కూడా

ఓపెన్ హోమ్ అంటే కేవలం ఆతిథ్యం ఇవ్వడమే కాదు ఆధ్యాత్మిక పోషణను అందించి విశ్వాసంలో బలపరచడం కూడా. దేవుని ప్రేమను అనుభవించాలని, ఆధ్యాత్మికంగా ఎదగాలని మరియు జీవితంలో మంచి ఫలితాలను సాధించాలని కోరుకునే ప్రతి విద్యార్థికి ఇది ఒక ఆశీర్వాద గృహం.

### 4. అన్ని కుటుంబాలు ఓపెన్ హోమ్‌కు అర్హమైనవే

నిజానికి ఏ కుటుంబం పరిపూర్ణమైనది కాదు. కాబట్టి, పరిపక్వత చెందిన కుటుంబముగా మార్పు చెందే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. కొత్తగా వివాహమైన కుటుంబమైనా, విద్యార్థి పరిచర్య గురించి పూర్తి అవగాహన లేకపోయినా ఓపెన్ హోమ్‌గా ఉంచవచ్చు. సీనియర్ గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ వారికి గైడ్ చేయవచ్చు.

## బైబిల్‌లో ఓపెన్ హోమ్‌లు

బైబిల్‌లో చాలా మంది విశ్వాసులు తమ గృహాలను తెరిచి, ఇతరులకు ఆతిథ్యం ఇవ్వడమే కాకుండా దేవుని రాజ్యం వ్యాప్తి చెందడానికి ఉపయోగించారు.

### 1) దేవునితో సహవాసం కొరకు

దేవుని ప్రతిరూపమైన ఆదాము, అవ్వలు తమ నివాసమైన ఏదేను తోటలో దేవునితో చక్కటి సహవాసం కలిగియున్నారు (ఆది 1:26-28). హనోకు మరియు అబ్రాహాము వంటి వారు కూడా దేవునితో బలమైన సంబంధం కలిగి ఉండి, తమ గృహాలలో దేవునికి ప్రధమ స్థానమిచ్చారు. (ఆది 12:3, గలతీ 2:29). వారు దేవునితో సన్నిహితంగా నడవడం, ఆయనతో మాట్లాడడం ద్వారా దేవుని ప్రేమను పంచారు.

### 2) దేవుని సేవకు కేంద్రంగా

పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కాలాల్లో, అనేకమంది విశ్వాసులు దేవుని రాజ్యాన్ని విస్తరించడానికి తమ ఇళ్లను ఉపయోగించారు.

షూనేమీయురాలు తన ఇంటిని ఏలీషా ప్రవక్తకు ఆతిథ్యం ఇవ్వడానికి మరియు దేవుని పరిచర్యకు ఉపయోగించింది. (2 రాజులు 4).

అకుల, ప్రిస్కిల్ల దంపతులు కూడా తమ ఇంటిని దేవుని వాక్యాన్ని బోధించడానికి, క్రైస్తవ నాయకుల ను తర్ఫీదు చేయడానికి ఉపయోగించారు. వారు అపొస్తలుడైన పౌలుకు అద్భుతమైన ఆతిథ్యం, సహకారం అందించారు (అపొ 18-19, రోమా 16:3-5, 1 కొరింథీ 16:19, 2 తిమోతి 4:19).

మార్తా, మరియ, లాజరు కూడా తమ ఇంటిని యేసుక్రీస్తుకు ఆతిథ్యం ఇవ్వడానికి మరియు ఆయన బోధలను వినడానికి ఉపయోగించారు (లూకా 10:38-42, యోహాను 12:1-11). మార్కు తల్లి అయినా మరియ కూడా తమ మేడ గదిని ప్రభువు రాత్రి భోజనం కొరకు మరియు ఆదిమ విశ్వాసుల ప్రార్థనల కోసం ఉపయోగించింది. (అపొ 1:12-14, 12:12)

### 3) విశ్వాసంలో బలోపేతం కావడానికి

చర్మకారుడైన సీమోను, కొర్నేలి వంటివారు కూడా తమ ఇంటిని పేతురు లాంటి వారికి ఆశ్రయం, ఆతిథ్యం ఇవ్వడానికి, ప్రార్ధన మరియు దేవుని వాక్యాన్ని వినడానికి ఉపయోగించారు. దేవుని సత్యాన్ని అంగీకరించి, క్రైస్తవులుగా మారారు (అపొ 9-10). కైసరయ వాడైన ఫిలిప్పు కూడా తన ఇంటిలోకి అపొస్తులులను చేర్చుకున్నాడు (అపొ 21:8).

## ఓపెన్ హోమ్స్‌ను బలోపేతం చేయడం

క్రీస్తు ప్రేమను ప్రతిబింబించే కుటుంబాలు మన సమాజానికి నిజమైన జీవపు వెలుగులను ప్రసాదిస్తాయి. ఆధునిక కాలంలో ఎదురవుతున్న విలువల క్షీణత, సంక్షోభాలు, ప్రతికూలతల నడుమ కుటుంబాలను బలపరుచుకోవడం, క్రీస్తును కేంద్రం గా చేసుకుని మన జీవితాలను నిర్మించు కోవడం మనందరి బాధ్యత. ఈ లక్ష్యాన్ని సాధించడానికి రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ అవసరం.

### 1) రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ

నేషనల్ ఇజియఫ్ యొక్క ఆరవ లక్ష్యమైన క్రైస్తవ కుటుంబం యొక్క ప్రాముఖ్యతను గ్రాడ్యుయేట్ కుటుంబాలకు మరియు లోకల్ ఇజియఫ్‌లకు రాష్ట్ర ఇజియఫ్ మరియు క్రిస్టియన్ హోమ్ సెల్ తెలియజేస్తూ రాష్ట్ర స్థాయిలో క్రైస్తవ వివాహం, కుటుంబం మరియు ఓపెన్ హోమ్స్‌పై సెమినార్లు, వర్క్‌షాప్‌లను నిర్వహించాలి.

### 2) లోకల్ ఇజియఫ్ పాత్ర

లోకల్ ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌లలో బైబిల్ ఆధారిత వివాహం గురించి, బైబిల్ ఆధారిత వివాహ జీవితం కలిగియుండటం గురించి మరియు వివాహం దేవుని దృష్టిలో పవిత్రమైనదని, త్రియేక దేవుని వలె భిన్నత్వంలో ఏకత్వాన్ని కలిగి క్రీస్తును కేంద్రంగా చేసుకున్న కుటుంబంగా ఎదుగుతూ, దేవుని రాజ్య వ్యాప్తిలో, క్రీస్తు శిష్యులను తయారు చేయడంలో యుఇయస్ఐ ఓపెన్ హోమ్‌గా ప్రముఖ పాత్ర పోషించాలని స్థానిక ఇజియఫ్‌లో ఉన్న ప్రతీ గ్రాడ్యుయేట్ కుటుంబానికి వివరణాత్మకంగా తెలియజేయాలి.

అంతేకాకుండా, ఓపెన్ హోమ్ అంటే ఏమిటి? దాని లక్ష్యం ఏమిటి? దాన్ని అమలు చేయడంలో ఎదురయ్యే సవాళ్ళు ఏమిటి? వంటి విషయాల ను ప్రతి గ్రాడ్యుయేట్ కుటుంబానికి వివరించాలి. ప్రతి కుటుంబం తమ ఇంటిని కనీసం ఇద్దరు విద్యార్థులకు (ఒక అబ్బాయి మరియు ఒక అమ్మాయి) మరియు ఒక కళాశాల క్యాంపస్‌కు "ఓపెన్ హోమ్" గా ఉండాలి. ప్రతి ఇజియఫ్ అన్ని క్యాంపస్‌లకు ఓపెన్ హోమ్‌లను అందించాలనే ప్రణాళికను కలిగి ఉండాలి.

### 3) సీనియర్ అడ్వైజర్ పాత్ర

క్రైస్తవ విశ్వాసాన్ని ప్రతిబింబించే విధంగా, ఇజియఫ్ మరియు అన్ని గ్రాడ్యుయేట్ కుటుంబాలు క్యాంపస్‌లలోని విద్యార్థులను చేరుకోవడానికి మరి యు వారి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడానికి "ఓపెన్ హోమ్స్" ను కలిగియుండే విధంగా సీనియర్ అడ్వైజర్ ప్రోత్సహించాలి.

## ఓపెన్ హోమ్‌లో ఎదుర్కొనే సవాళ్ళు

ఓపెన్ హోమ్‌లు మనకు అనేక ఆశీర్వాదాలను అందిస్తున్నాయి. అయితే, ఈ ఆశీర్వాదాలతో పాటు, కొన్ని సవాళ్ళను కూడా మనం ఎదుర్కొంటున్నాం. ఈ సవాళ్ళను అర్థం చేసుకోవడం మరియు వాటిని ఎలా జయించాలో తెలుసుకోవడం మన ఆధ్యాత్మిక ప్రయాణంలో చాలా ముఖ్యం. దేవుని ప్రేమలో నిలుచుండి, ఆయన గైడెన్స్‌తో ఈ సవాళ్ళను అధిగమించవచ్చు.

### 1. అనారోగ్యకరమైన సంబంధాలు, సంభాషణలు మరియు పోటీతత్వం

కొన్నిసార్లు, ఓపెన్ హోమ్‌లో మనం అనారోగ్య కరమైన సంబంధాలను చూస్తాం. వాస్తవాలను గుర్తించకుండా ఇతరులతో పోటీపడటం, అసూయ పడటం, దుష్ప్రచారం చేయడం మన ఆధ్యాత్మిక వృద్ధికి అడ్డుపడతాయి. ఈ ప్రవర్తనలన్నీ మన హృదయాలను దేవుని నుండే కాకుండా తోటి విశ్వాసుల మధ్య ఉండే సఖ్యత నుండి కూడా దూరం చేస్తాయి.

దేవుని వాక్యం ఇలా సెలవిస్తుంది, "ప్రేమ దీర్ఘకాలము సహించును, దయ చూపించును. ప్రేమ మత్సరపడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు; అది ఉప్పొంగదు." (1 కొరింథీ 13:4) కాబట్టి, మనం ప్రేమగల వ్యక్తులుగా వ్యవహరించాలి.

### 2. గర్వం, స్వార్థం మరియు అహంకార ధోరణులు

కొందరు తమను తాము ఇతరులకన్నా ఉన్నతంగా భావించుకోవడం, లేదా ఇతరులను తక్కువగా చూడటం వంటి వైఖరులను ప్రదర్శిస్తారు. అలాగే, స్వార్థం మరియు అహంకారం వంటివి కూడా ఈ పరిస్థితులలో వెలుగులోకి రావచ్చు.

దేవుడు మనకు నేర్పినట్లుగా, మనం వినయంతో జీవించాలి. "ప్రతి ఒక్కరూ తనకంటే ఇతరులను యోగ్యుడని భావించాలి" అని అపొస్తలుడైన పౌలు అంటాడు. (ఫిలిప్పీ 2:3)

### 3. ఓపెన్ హోమ్‌లు అందిస్తున్న కుటుంబాల గురించి పుకార్లు చెప్పడం

కొన్నిసార్లు, మనలో కొందరు ఓపెన్ హోమ్‌గా ఉన్న గ్రాడ్యుయేట్ల గురించి పుకార్లను వ్యాప్తి చేయడం చూస్తాం. ఇది దేవుని దృష్టిలో పాపం. తప్పు ఏదైనా జరిగితే వ్యక్తిగతంగా మాట్లాడి సరిచేయాలి. పుకార్లు వ్యాప్తి చేయడం ద్వారా మనం తప్పు చేస్తున్నామని గ్రహించు కోవాలి. అప్పుడే, మనం నిజాయితీతో, సత్యంతో జీవించగలం.

### 4. కుటుంబం, ఉద్యోగం, ఇయు మరియు చర్చి మధ్య సమతుల్యతను కాపాడుకోవడం

ఓపెన్ హోమ్‌గా ఉంటునప్పుడు, కుటుంబం, ఉద్యోగం, ఇయు పరిచర్య మరియు చర్చి వంటి నాలుగు విషయాల మధ్య సమతుల్యతను కాపాడుకోవడం చాలా కష్టతరం అవుతుంది. అయితే, మనం ప్రార్థనలో దేవునిపై ఆధారపడి బ్యాలెన్స్ చేసుకోవచ్చు. దేవుడు మనకు జ్ఞానం మరియు శక్తిని ఇచ్చి, ముందుకు సాగేందుకు సహాయపడతాడు.

### 5. వెలతో కూడుకున్నది

ఓపెన్ హోమ్‌లో మన సమయం, డబ్బు, ఇతర వనరులను ఖర్చు చేయాల్సి ఉంటుంది. మంచి రోల్ మోడల్‌గా ఉంటూ వెల చెల్లించడానికి సిద్ధంగా ఉండాలి. దానితో పాటు మనం వ్యక్తుల మధ్య ఉండే సంభాషణలను గూర్చిన నైపుణ్యాలను (Inter-Personal Communication Skills) మెరుగుపరచుకోవాలి. ఇవన్నీ కష్టతరమైనవి అయినప్పటికీ, మనం దేవుని ప్రేమను మరియు మన విద్యార్థులపై, గ్రాడ్యుయేట్స్‌పై, స్టాఫ్‌పై మనకున్న ప్రేమను గుర్తుంచుకోవాలి. అంతేకాకుండా, మనం చేసే ప్రతి దానిలో దేవుని మహిమను కోరాలి.

### ముగింపు

ఓపెన్ హోమ్స్ విద్యార్థుల జీవితంలోని ఆధ్యాత్మిక, భావోద్వేగ, సామాజిక, ఆర్థిక, శారీరక అంశాలకు సంబంధించిన అవసరాలను, సవాళ్ళను పరిష్కరిస్తుంది. వారిని శిష్యులుగా, శిష్యులను తయారుచేసేవారిగా మరియు క్రీస్తువంటి నాయకులుగా తీర్చిదిద్దుతుంది.

యేసు, "కోత విస్తారమేగాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పాడు." కాబట్టి, కోత యజమానిని ప్రతి కళాశాలకు పనివారి (ఓపెన్ హోమ్స్) ని పంపమని అడుగుదాం (మత్తయి 9:37-38). దేవుడు మనకు సహాయం చేసి, మన గృహాలను విద్యార్థుల కోసం తెరిచి, వారిని శిష్యులను తయారుచేసేవారిగా తీర్చి దిద్దాలని ప్రార్థిద్దాం!

**– వి.వి. సుందర్ సింగ్ బాబు**
కార్యదర్శి, యుఇయస్ఐ పబ్లికేషన్ ట్రస్ట్ మరియు కమ్యూనికేషన్ అండ్ నెట్‌వర్కింగ్ డిపార్ట్‌మెంట్, యుఇయస్ఐ

**(ఈ ఆర్టికల్ మొదటిసారి ఇవాంజలికల్ గ్రాడ్యుయేట్ జనవరి - మార్చి 2021 సంచికలో ప్రచురించబడింది.)**

# విశ్వమంతా ప్రకటించాలి క్రీస్తు వాణి



డాక్టర్ ఎన్.ఎమిల్ జెబసింగ్



డాక్టర్ అనంతి జెబసింగ్

**1980** వ సంవత్సరంలో, ప్రసార మాధ్యమాల ద్వారా దేవుని సువార్తను ప్రపంచమంతటా ప్రకటించాలనే సంకల్పంతో విశ్వవాణి రేడియో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆ దినాలలో, చిన్నా, పెద్దా, ఊరు, వాడ అంతా దేవుని వాక్యం రేడియో మరియు మైకుల ద్వారా వినిపించేది. ఈ విశ్వవాణి పరిచర్యను ప్రారంభించిన డాక్టర్ ఎన్. ఎమిల్ జెబసింగ్ భారతదేశ మిషనరీ పరిచర్యకు దేవుడు ప్రసాదించిన ఒక అపురూపమైన కానుక.

ఆయన 45 సంవత్సరాల పరిచర్యలో, నశించిన ఆత్మల దాహాన్ని తీర్చాలనే తపనతో, ఎంతో మంది యౌవనస్తులు తమ ప్రాణాలను మిషనరీ పరిచర్యకు అర్పించారు. డాక్టర్ జెబసింగ్ చేసిన పరిచర్య, భారతదేశ మిషనరీ చరిత్రలోనే ఒక సువర్ణయుగంగా కీర్తించబడుతుంది.

ఆయనను ముద్దుగా 'అన్నన్' ( తెలుగులో 'అన్న') అని పిలిచేవారు. ప్రార్థనా జీవితంలో, వినయంలో అన్నింటికీ మించి దేవుని సేవకునిగా వాక్యాన్ని ప్రకటించడంలో ఆయనకు ప్రత్యేకమైన స్థానం ఉంది. ఆయన కలం ఎంతో శక్తివంతమైనది. ఆయన రాసిన పాటలు, ప్రసంగాలు అనేక మంది హృదయాలను తాకి, వారిని దేవుని వైపుకు తిప్పడానికి, రూపాంతరం చెందడానికి దోహదపడ్డాయి.

తమిళంలో ఆయన రాసిన 135 పాటలు, మిషనరీ పరిచర్యకు ఒక నూతన జీవం పోశాయి. ఆయన పాటలూ, సందేశాలూ నేటికీ ఇంటర్నెట్ ద్వారా అందుబాటులో ఉన్నాయి.

## రక్షించబడిన జీవితం

ఎమిల్ జెబసింగ్,1940 జనవరి 10న రెవరెండ్ వై.సి.నవమణి మరియు శ్రీమతి గ్రేస్ నవమణి దంపతులకు జన్మించారు. 17 సంవత్సరాల వయస్సు లో, శ్రీ పి.శామ్యూల్ మరియు శ్రీ జీవనాంతం ద్వారా క్రీస్తు రక్షణలోనికి నడిపించబడ్డారు. యేసుక్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించిన రోజు నుండి ఆయన యేసు ప్రభువు ఇచ్చిన 'చివరి ఆజ్ఞకు' లోబడే ఉన్నాడు.

సాయర్ పురంలోని పోప్స్ కాలేజీలో ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసి, ప్రభువు పనిలో ముందు కు కదిలాడు. అప్పటి నుంచి ఆయన వెనుదిరగలేదు.

## ప్రారంభ పరిచర్య

పరిచర్య ప్రారంభ దినాల్లో, విబిఎస్ (వెకేషన్ బైబిల్ స్కూల్) పరిచర్యలలో చురుకుగా

పాల్గొన్నాడు. ఒక్కసారి కూడా యేసుక్రీస్తు నామం వినని ప్రజల కొరకు ఆయన హృదయం ఎల్లప్పుడూ పరితపించేది. ఆయన ఫ్రెండ్స్ మిషనరీ ప్రేయర్ బ్యాండ్ (ఎఫ్ఎంపీబీ) వ్యవస్థాపకుల్లో ఒకరిగా సేవలం దించడమే కాకుండా, ట్రాన్స్ వరల్డ్ రేడియో దక్షిణాసియా రీజనల్ డైరెక్టర్గా కూడా సేవలం దించాడు.

సువార్తను భారత ఉపఖండంలోని మారుమూల గ్రామాలకు, అనేక భాషా సమూహాలకు చేర్చాలనే ఆయన కోరికను సాధించడానికి రేడియోను ఒక ప్రభావంతమైన సాధనంగా ఉపయోగించు కున్నాడు. తన పరిచర్యలో, రేడియో ద్వారా సువార్తను వ్యాప్తి చేయడం ద్వారా అనేక మంది జీవితాలను మార్చడానికి ప్రయత్నించాడు.

### భారత దేశంలో సమైక్య మిషనరీ పరిచర్య

మిషనరీ పరిచర్యలో ప్రజలను సమైక్యం చేసేందుకు 'బ్లెస్ ఇండియా - విజన్ 2020' ను జెబసింగ్ స్థాపించాడు. రోమా 15:20 వచనం ఆయన హృదయంలో లోతుగా నాటుకుని, తన పరిచర్యను ముందుకు నడిపించింది. "క్రీస్తు తెలియని చోట సువార్తను ప్రకటించాలనే ఆశయం నాది. వేరొకరి పునాది మీద నిర్మించాలని నేను భావించను" అని ఆయన ఎల్లప్పుడూ నొక్కి చెప్పేవాడు.

ఈ దృఢ నిశ్చయంతో, క్రీస్తులోని తన సహోద్యోగులతో కలిసి ప్రార్థించి, 1980 మే 1న తమిళనాడులోని టుటికోరిన్లోని రాబిట్ ఐలాండ్లో 'విశ్వవాణి' పరిచర్యను ప్రారంభించాడు.

### పరిచర్య విస్తరణ

విశ్వవాణి పరిచర్యలో, ఇప్పుడు భారతదేశం అంతటా అనేక మంది పూర్తికాల పరిచర్యలో ఉన్నారు. మిషన్ క్షేత్రాలు ఒకదాని తర్వాత ఒకటి తెరుచుకుంటూ, దేవుని రాజ్యాన్ని విస్తరింపచేస్తున్నాయి. మొదటి తరం విశ్వాసులు వృద్ధి చెందడంతో వారిని బలపరచడం కోసం "ఇండియా బిలీవర్స్ ఫెలోషిప్" అనే సోదర సంస్థను ప్రారంభించారు.

ఇండియా బిలీవర్స్ ఫెలోషిప్ ద్వారా, గతంలో చేరుకోలేని అనేక గ్రామాలకు దేవుని వాక్యం చేరుకుంది. ఈ సంస్థ ద్వారా అనేక గ్రామాలలో చర్చి గంటలు మ్రోగాయి, ప్రజల హృదయాలలో దేవుని ప్రేమను నాటి, వారి జీవితాలను మార్చాయి. ఇది విశ్వవాణి పరిచర్యకు ఒక కొత్త అధ్యాయాన్ని తెరిచి, దేవుని కృపతో భారతదేశంలో అనేక మందిని ఆయన వైపుకు ఆకర్షిస్తోంది.

### వివాహ జీవితం

డాక్టర్ జెబసింగ్, ఆంగ్ల భాషాశాస్త్రంలో డాక్టరేట్ డిగ్రీ పొందిన కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ అనంతిని వివాహం చేసుకున్నాడు. ఆమె టుటికోరిన్ ప్రాంతంలోని పేదరికంలో ఉన్న ప్రజల దుస్థితిని చూసి ఆమె చలించిపోయింది. భారతీయ ప్రజల సామాజిక స్థితిగతులను మెరుగుపరచడానికి, "ది గుడ్ సమరిటన్" అనే సంస్థను స్థాపించింది. ఆమె ప్రారంభించిన "విశ్వాసి సంగతి", ఎన్నో నిరుపేద కుటుంబాల జీవితాలను మార్చివేసింది.

### డాక్టర్ అనంతి మురికివాడలలో పరిచర్య

భారతీయులందరిలాగే, ఆమె కూడా తన జీవితంలో ప్రతిరోజూ వీధుల్లోని పేదరికాన్ని చూసింది. అయితే, ఒక రోజు ఢిల్లీలోని తన అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న 25,000 మంది ఉన్న మురికివాడలో పిల్లల హృదయాలను మార్చడానికి దేవుడు ఆమెను పిలుచుకున్నాడు.

ఆమె జీవితంలో మలుపు తిరిగిన రోజు అది. ఆహారం కోసం ఒక చిన్న పిల్లవాడు ఆమె ఇంటి తలుపు తట్టాడు. ఆ తర్వాత మరికొందరు పిల్లలు వచ్చారు. వారిని చూసి డాక్టర్ అనంతి హృదయం కలిచి వేయబడింది. ఆహారం మాత్రమే కాదు, వారికి చదువు నేర్పించి, వారిని ప్రత్యేకంగా ప్రేమించాలనిపించింది ఆమెకు.

వారం రోజుల తర్వాత, ఆ బాలుడు మరియు 25 మంది పిల్లలు 'పాఠశాలకు' హాజరు కావడం ప్రారంభించారు. కాలం గడిచే కొద్దీ, పిల్లల సంఖ్య పెరిగింది. అతి త్వరలోనే 100 మందికి పైగా పిల్లలు ఆమె 'పాఠశాల' కు వచ్చేవారు.

1991లో అలకనంద మురికివాడలోని "టాయిలెట్ కాంప్లెక్స్" లో ఒక పాఠశాలను

స్థాపించడానికి అనుమతి పొందారు. ఆమె కృషి ఫలితంగా, 1998 నాటికి, 18 మంది వాలంటీర్ల సహాయంతో ఈ మురికివాడలోని అన్ని వయస్సులకు చెందిన 600 మందికి విద్యను అందించడం ప్రారంభించారు. ఈ పిల్లల పట్ల అపారమైన మక్కువతో డాక్టర్ అనంతి 150 మందికి పైగా సిబ్బందితో ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారు. వారికి ఉచిత విద్య, పోషకాహారం మరియు వైద్య సంరక్షణను ఈ సంస్థ ద్వారా అందిస్తున్నారు.

సుమారు 1,000 మంది నిరుపేద పిల్లలు మరియు కుటుంబాలు ఆమెను "మమ్మీ-జీ" అంటే హిందీలో "గౌరవనీయమైన తల్లి" అని పిలుచుకుంటారు. ఇది ఆమె కృషికి, ప్రేమకు మరియు వారి జీవితాలపై చూపిన ప్రభావానికి నిదర్శనం. అనంతి తన సేవలను అలకనంద మురికివాడకు మాత్రమే పరిమితం చేసుకోలేదు.

**క్రైస్తవ విశ్వాసులంగా, మన సంఘంలోని పరిస్థితులకు సున్నితంగా స్పందించి, దేవుని ప్రేషిత ఆజ్ఞకు లోబడి ఆయన మిషనరీ పరిచర్యలో మన బాధ్యతను గుర్తించాలి.**

ఆ తర్వాత ఆమె అనేక గిరిజనుల మధ్య మారుమూల గ్రామాలలో తన బోధనా పరిచర్యను విస్తరించారు. వారి భాష మరియు సంస్కృతిని గౌరవించి వారి లిపిని అభివృద్ధి చేయడానికి కృషి చేశారు.

## బలహీనతలో బలమైన పరిచర్య

డాక్టర్ జెబసింగ్ జీవితం, విశ్వాసానికి, నిబద్ధతకు ఒక అద్భుతమైన ఉదాహరణ. 2000వ సంవత్సరంలో, ఆయన నాన్-హాడ్కిన్స్ లింఫోమా అనే ప్రాణాంతక వ్యాధితో బాధపడ్డాడు. అయితే, ఈ కష్టకాలంలో కూడా ఆయన దేవుని వాక్యంలో బలం పొంది, తన పరిచర్యను కొనసాగించాడు. 13 సంవత్సరాల పాటు, ఆయన తన బలహీనతను లెక్కచేయకుండా దేవునికి సేవ చేశాడు. 2013 డిసెంబర్ 19న, ఆయన ఈ లోకం విడిచి వెళ్లాడు.

డాక్టర్ జెబసింగ్ గారి శ్రీమతి అనంతి జెబసింగ్ మరియు వారి ముగ్గురు పిల్లలు పరిచర్యలో కొనసాగుతున్నారు.

డాక్టర్ ఎమిల్ జెబసింగ్, తన జీవితంలో చేసే ప్రతి పనిలోనూ దేవుని వాక్యాన్ని ప్రస్తావించేవాడు. ఆయన ప్రార్థనా జీవితం, చురుకైన జీవనశైలి, మిషన్స్ పట్ల ఆసక్తి, దేవుని బిడ్డలైన తన సోదరుల పట్ల ప్రేమ, ఇతరులకు సహాయం చేయడంలో చూపించే దయ, ప్రతి ఒక్కరినీ సమానంగా ప్రేమించడం - ఇవన్నీ ఆయన హృదయ రక్షకుడైన యేసును ప్రతిబింబించేవి.

## ముగింపు

యుఇయస్ఐ నాల్గవ లక్ష్యం అయిన 'మిషన్స్' గురించి అవగాహనను పెంపొందించుకోవడం అత్యవసరం. క్రైస్తవ విశ్వాసులంగా, మన సంఘంలోని పరిస్థితులకు సున్నితంగా స్పందించి, దేవుని ప్రేషిత ఆజ్ఞకు లోబడి ఆయన మిషనరీ పరిచర్యలో మన బాధ్యతను గుర్తించాలి.

ఈ కాలంలో, వివేచనతో ప్రసార మాధ్యమాలను ప్రభువు కొరకు ఉపయోగించాలి. ఈతరం యువతను ప్రభువు కొరకు సంపాదించడానికి మనవంతు కృషి చేయడం ద్వారా, దేవుని రాజ్యం విస్తరించడానికి మనం కృషి చేయాలి.

సెంట్రల్ తెలంగాణ "రీజనల్ గ్రాడ్యుయేట్ కాన్ఫరెన్స్", ఎమిల్ జెబసింగ్ ధ్యానమందిరం, భువనగిరిలో జరిగింది. మా విద్యార్థి దశలో, ఆత్మీయ ఎదుగుదలకు సహకరించిన విశ్వవాణి రేడియో పరిచర్యను బట్టి, ఆ సంస్థ వ్యవస్థాపకులైన కీ.శే.ఎమిల్ జెబసింగ్ మరియు వారి సతీమణి అనంతిలను బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

సాంకేతిక వనరులను, ఆధునిక డిజిటల్ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రభువు సేవలో ఆసక్తితో సంఘ పరిచర్యలో కొనసాగడానికి, దేవుని రాజ్య విస్తరణలో, దేవుని మహిమార్థం శ్రమించడానికి, జెబసింగ్ దంపతుల జీవితాలు మనందరికీ ఆదర్శం కావాలని ప్రార్థిస్తున్నాను.

**(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)**

- రూత్ వినయ్,
ప్రగతినగర్, హైదరాబాద్

సాక్ష్యం

# బహుగా ఫలించాలి

నా పేరు బి. మేరి ఎస్తేర్. నేను ఒక సాధారణ క్రైస్తవ కుటుంబంలో, ఓబెదు మరియు బ్యూలా దంపతులకు రెండవ సంతానంగా జన్మించాను. నాకు ఒక అన్నయ్య ఉన్నాడు. చిన్నప్పటి నుండి నేను సండేస్కూల్‌కు వెళ్లేదానిని. నా తల్లిదండ్రులు ప్రార్థన మరియు దేవుని వాక్యాన్ని నాకు నేర్పించడం ద్వారా, దైవిక వాక్యం నా మనసులో నాటుకుంది.

### దేవుని కాపుదల

నేను పుట్టకముందే, నా తల్లిదండ్రులకు దేవుడు యెహెజ్కేలు 37:1-10 ప్రకారం వాగ్దానం చేశాడు. నా తల్లికి థైరాయిడ్ సమస్య ఎక్కువగా ఉన్న పరిస్థితులలో నేను పుట్టాను. పుట్టగానే నేను డీ ఆక్సిజినేటెడ్ అయిన కారణంగా నీలి రంగుతోకి మారిపోయాను. వేరే హాస్పిటల్లో ఇంకుబేటర్‌లో ఉంచిన తర్వాత నేను ఏడ్చాను. ఆ తర్వాత కూడా అనేక సార్లు దేవుడు నన్ను కాపాడాడు. ఒకసారి, నేను రెండేళ్ల వయసులో ఉండగా, రోడ్డుపై ఉన్న నాపైకి బస్సు వచ్చి ఆగింది. నేను అలాగే కూర్చున్నాను. అందరూ చూస్తుండగా, దేవుడు ఆ ప్రమాదం నుండి నన్ను కాపాడాడు.

### ప్రభువును అంగీకరించుట

సండేస్కూల్ ద్వారా నేను దేవుని వాక్యాన్ని కొద్దిగా అర్థం చేసుకున్నాను. రోమా 6:23 ప్రకారం, "పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపా వరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము" అని తెలుసుకున్నాను. నేను నరకానికి పాత్రురాలనని, అట్టి మరణం నుండి తప్పించువారు యేసు క్రీస్తు ఒక్కడేనని గ్రహించాను.

రక్షణలేని మా కొరకు మా అమ్మ ఒక్కొసారి కన్నీటితో రోజంతా ప్రార్థించేది. ఆ కన్నీటి ప్రార్థన నా హృదయాన్ని ప్రభావితం చేసి, నేను త్వరగా ప్రభువును అంగీకరించేలా చేసింది.

నేను రక్షణ పొందడానికి, దేవుడు ఇయు పరిచర్యను, చర్చ్‌ని ఉపయోగించుకున్నాడు. ఇసిలో దేవుని వాక్యమును క్రమపద్ధతిలో వివరిస్తుండగా దేవుడు నాతో స్పష్టముగా మాట్లడాడు. యోహాను 1:12 ప్రకారం సెప్టెంబర్ 29, 2019 న నేను దేవుని బిడ్డనయ్యాను.

### దేవుని ప్రభావం నా జీవితంలో


రక్షణ పొందిన తరువాత, నేను మౌనధ్యాన సమయం కలిగియుండడం డిటి క్యాంపులో నేర్చుకున్నాను. ప్రతి రోజు మౌనధ్యాన సమయం కలిగియుండడం ద్వారా నా ఆత్మీయ జీవితానికి ఎంతో ఉపయోగపడింది. దేవుని వాక్యంతో నా జీవితం బలపరచడంతో, నేను ప్రతి నిర్ణయాన్ని వాక్యానికి అనుగుణంగా తీసుకుంటున్నాను.

మైక్రో ప్రేయర్ సెల్స్ (యంపిసి) లో మెంటార్ నన్ను ప్రోత్సహించి, ధైర్యపరిచి, బలపరిచారు. బైబిల్ స్టడీస్, పిబియస్, జిబియస్‌ల ద్వారా నేను ఎంతగానో ఆధ్యాత్మీకంగా బలపడ్డాను.

"ఎక్సలెన్స్ ఇన్ స్టడీస్" అనే అంశం ద్వారా, దేవుని కోసం చదవాలని నా ఉద్దేశ్యం బలపడింది. యల్‌టి క్యాంపులో "కెరీర్ గైడెన్స్" టాపిక్ నా చదివే విధానాన్ని మార్చింది. దేవుడు నాకు నేర్పించిన విధంగా, పరీక్షల్లో మంచి మార్కులు సాధించాను.

### జీవిత లక్ష్యం

యోహాను 15:8 ప్రకారం, "బహుగా ఫలించుట వలన పరలోకపు తండ్రికి మహిమను చేకూర్చాలి." అనేది నా జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాను. నా కోసం ప్రార్థించండి.



# ఆ క్రిస్మస్ సాయంత్రం

అక్టోబర్‌లో సెలవులకు ఇంటికి వెళ్ళడమే. ఆ తర్వాత ఇప్పటి వరకూ వెళ్ళనే లేదు. దాదాపు నెలకు పైగానే అయింది. క్రిస్మస్‌కు కాస్త ముందుగానే వెళ్ళాలని ప్లాన్. కానీ రవి అన్నేమో, “తమ్ముడూ, దేవుడు మన ప్రార్థనలు విన్నాడు. డిసెంబర్ 9న డిగ్రీ కాలేజ్ హాస్టల్లో, పన్నెండున బిసి హాస్టల్‌లో, పదహారున ఇంజనీరింగ్ కాలేజ్‌లోనూ క్రిస్మస్ ఈవెంట్స్ ఉన్నాయి” అని ఒక పెద్ద చిట్టానే చదివిండు.

“అదేందన్నా! నేను జర ముందుగాల్నే ఊరికి పోదామనుకున్నా, మస్తు రోజులాయె” అని అన్నాను. కానీ, “తమ్ముడూ, ఇప్పుడు మీరే సీనియర్స్. అన్నీ మీరే చూసుకోవాలి. మేము గ్రాడ్యుయేట్స్‌మి. డైరెక్ట్‌గా మేము ఇన్వాల్ అవలేం. కాబట్టి, మీరు ఇనిషియేషన్ తీసుకోవాలి. నెక్స్ట్ ఇయర్ మీరు ఉండరు. మీ జూనియర్స్ ఈ లైన్‌లోకి రావాలి. ఈ పని ఒకరి నుంచి మరొక విద్యార్థికి అందించబడాలి. కళాశాల ప్రాంగణాలను యేసుక్రీస్తు సువార్తతో ప్రభావితం చేయాలి. విద్యార్థులను ఆయన శిష్యులుగా చేసేటంతవరకు మనం పాటుపడాలి. ఇదే గదా! తమ్ముడూ మన దర్శనం” అన్నాడు.

అన్నీ విన్నాక నాకు కూడా నిజమే అనిపించింది. “ఒకే! అన్న” అన్నాను.

ఆ తర్వాత, ఈవెనింగ్ గూగుల్ మీట్‌లో సీనియర్స్‌ను (బిలీవింగ్ స్టూడెంట్స్) గ్యాదర్ చేయమని అన్న అన్నాడు. ఆ గూగుల్ మీట్‌లో మేము చాలా విషయాలు డిస్కస్ చేశాం. అందరూ వాళ్ళ వాళ్ళ ఐడియాస్, సజెషన్స్, అన్నీ షేర్ చేశారు. సింగింగ్, గేమ్స్, కేక్, స్నాక్స్, స్పీకర్ వంటి అన్ని విషయాల గురించి ప్రార్థన చేశాం.

డిసెంబర్ పదిహేనవ తేదిన మా హాస్టల్‌లో జరిగిన ఇయు క్రిస్మస్‌కు చాలా మందే వచ్చారు. దాదాపు పిలిచిన వాళ్ళందరూ వచ్చారు. నా రూమ్‌లో ఉన్న సలీం కూడా వచ్చాడు. గత మూడు సంవత్సరాలుగా వాడిని పిల్చినా, ఎప్పుడూ రాలేదు. కనుక ఈ సారి పిలువలేదు.

“అరె! అందర్నీ పిల్చినావ్? నన్నెంచుకు పిల్వలేదు? గీసమత్సరమే గల్సి ఉంటాం. ఇది అయినాక నువ్వెక్కడ పోతావో, నేనెక్కడ పోతానో అని మెహబ్బత్ తోనే వచ్చిన” అంటూ అటెండయ్యాడు.

అందరం కలిసి చాలా ఇంట్రెస్టుగా డెకరేషన్ చేసినాం. వచ్చే ఏడు మేముండం. మా జానియర్లే

జేస్తరు. ఇలా జేయాలే అని చెప్పనికి గాదు గాని జర ఇష్టంగానే జేసినాం. వారం దినాలు ప్రతి సాయంత్రం ప్రాక్టీసు జేసుడు, ప్రార్థన జేసుడు. మంచిగుంది. ఎదురు జూసిన సమయం రానే వచ్చింది. సింగింగ్ అదిరిపోయింది.

"పుడమి తల్లి పులకించింది అనే పాట ట్రాక్ పెట్టి పాడినం. అది ఎంత బాగా వచ్చిందో ఏ మో గానీ, పాట అయినాక చప్పట్లే, చప్పట్లు. నా ఫ్రెండ్స్ ప్రేమ్, నవీన్‌లు కండక్ట్ చేసిన గేమ్స్ అందరూ ఎంజాయ్ చేసిండు. గేమ్స్, యాక్టివిటీస్ అయినాక, మా జస్ట్ సీనియర్ అన్న ప్రజ్వల్ స్పీకర్‌గా వచ్చిండు. అందర్లో ఆశ్చర్యం. ఏం చెబుతాడో విందామని ఎదురు చూశారందరు. ప్రజ్వలన్న తనదైన శైలిలో సువార్తను ఐదు పాయింట్లల్ల చక్కగా చెప్పిండు. తన సాక్ష్యాన్ని చెప్తూ తన సక్సెస్ వెనుక దేవుడున్నాడని చెప్పాడు.

దేవుడుదెవరు? ఆయన లక్షణాలన్నీ వివరించాడు. అన్న మాట్లాడే విధానం అందర్నీ ఆకట్టు కుందేమో? అంతవరకు ఎంజయ్ చేస్తూ కేరింతలు కొట్టిన వారంతా ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. వాతావరణం గంభీరంగా మారిపోయింది.

"దేవుడిచ్చే ఈ క్రిస్మస్ ఆనందాన్ని కావాల నుకుంటున్న వారంతా మీ చేయి చూపిస్తే మీకోసం నేను ప్రేయర్ చేస్తాను" అని చెప్పగానే దాదాపు చాలామందే చేయెత్తారు. నేను, నవీన్, ప్రేమ్, రవి అన్న, ఇంకా జూనియర్స్ అందరం చేయి ఎత్తిన వాళ్ళనందరినీ గుర్తుపెట్టుకున్నాం. వారి కోసం ప్రజ్వలన్నతో పాటు మేమూ మౌనంగా ప్రార్థించాం. "సైలెంట్ నైట్" సాంగ్, కేక్ కటింగ్‌తో మీటింగ్ ముగిసింది. అందరూ వచ్చి థ్యాంక్స్ చెప్పారు. "దీని గురించి తెలుసుకోవడానికి ఇంకేమైనా బుక్స్ ఉన్నాయా?" అని ఒకరిద్దరు అడిగారు.

దాదాపు అందరూ వెళ్ళిపోయారు. అక్కడున్న కుర్చీలన్నీ మేము సర్దుతున్న సమయంలో సలీం వచ్చాడు. "రే జానీ! ప్రజ్వల్ అన్న చెప్పిన మెసేజ్ నిజంగా నాకోసమేరా. నాకు అవసరమైనదేదో ఆయన చెప్పాడు. చేసిన తప్పులు క్షమించమని అడిగితే క్షమించి వీటిని అసలు గుర్తుంచుకోని దేవుడు కాబట్టి, నా తప్పులన్నీ క్షమించమని అడిగారా. నిజంగా నీవు ప్రార్థన వింటున్నట్లయితే, నా హృదయంలో శాంతిని దయచేయమని ప్రార్థన చేశాను. చెప్పలేని ఆనందం వచ్చిందిరా. ఎంతో నెమ్మది కలిగింది. నాకు ఈ దేవుడు కావాలిరా" అన్నాడు. ఆనందం పట్టలేక వాన్ని కౌగలించుకున్నా.

అన్నిచోట్లా ఇయుు క్రిస్మస్ ప్రోగ్రామ్స్ అయిపోగానే ఊరెళ్లాలని సర్దుకుంటుంటే సలీం వచ్చి, "మళ్ళీ ఎపుడొస్తావ్ జానీ?" అని అడిగాడు. నేను నవ్వుతూ, "నెక్స్ట్ ఇయర్ రా" అన్నాను.

"జానీ! మీరు క్రిస్మస్‌ను ఎలా జరుపుకుంటారో చూడాలని ఉందిరా, నేను నీతో రావచ్చా?" అని సలీం ఆసక్తి అడిగాడు. "తప్పకుండా రా! వెళ్దాం" అని చెప్పి, వాడు సర్దుకునేంత వరకు ఆగి ఇద్దరం బయలుదేరి వెళ్ళాం.

సలీంను చూసి మా అమ్మా, నాన్న ఎంతో సంతోషించారు. చర్చిలో క్రిస్మస్ సింగింగ్ ప్రాక్టీస్, క్యారల్స్, డెకరేషన్స్ సలీంకు అన్నీ కొత్తగా అనిపించాయి. వాడు ఎంతో ఎంజాయ్ చేశాడు. యేసుక్రీస్తును నమ్మిన వారిలో ఉన్న ప్రత్యేకత, ప్రేమ, ఐక్యత చూసి సలీం ఎంతో ఆశ్చర్యపోయాడు.


"థ్యాంక్స్ రా! జానీ, నేను నిజమైన దేవుని తెలుసుకోవడానికి, ఆయన బిడ్డలతో కలిసి సహవాసం చేయడానికి అవకాశం కల్పించావు. థ్యాంక్స్, బై నీకు" అని సలీం కృతజ్ఞతతో అన్నాడు.

నేను వాడి చేయి పట్టుకుని, "అది నేనిచ్చిన అవకాశం కాదు సలీం. దేవునికి నీపట్ల ఉన్న ప్రణాళిక" అన్నాను.

"ఆ సాయంత్రం దేవుడు నా హృదయ తలుపు తట్టిన క్షణం నేను మర్చిపోలేనురా" అని సలీం కంటతడి పెడుతూ అన్నాడు. దేవునికి మనసులోనే కృతజ్ఞతలు తెల్పుతూ మళ్ళీ ఆప్యాయతతో వాడిని కౌగలించుకున్నాను.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

# డిసెంబర్ ‘24 – లూకా గ్రంథము (1–7 అధ్యాయాలు)



**అడ్డం**

1. జెకర్యా కుమారుడైన యోహాను ఎవరి కొరకు త్రోవను సరాళము చేశాడు?
3. ఇది మొదలుకొని అన్ని తరముల వారు నన్ను ధన్యురాలు అంటారు అన్నది ఎవరు?
4. ఎవరు పుట్టినందున అనేకులు సంతోషింతు రనెను?
5. యేసు యొర్దాను నది నుండి తిరిగి వచ్చిన తర్వాత నలువది దినములు అరణ్యములో ఎవరి చేత శోధింపబడ్డాడు?
7. యేసు గొప్పవాడై ఎవని కుమారుడన బడును?
8. యేసు వాక్యాన్ని ఎలా బోధించేవాడు?
9. యేసు బోధింప ప్రారంభించినప్పుడు ఎన్ని ఎండ్లు కలవాడు?

**నిలువు**

2. ఇశ్రాయేలు ఆదరణ కొరకు కనిపెట్టు కొనినది ఎవరు?
3. మనుష్యుల పాపాలు క్షమించుటకు ఎవరికి అధికారం కలదు?
6. మన జీవిత కాలమంతయు పరిశుద్ధముగా, నీతిగాను సేవింపను ఏలాగు ఉండవలెనని రక్షణను అనుగ్రహించెను?
8. ఎలీసబెతు ఎవరి వంశానికి చెందిన కుమార్తెలలో ఒకరు?

– జీవన్ కుమార్, ఆఫీస్ స్టాఫ్, హైదరాబాద్

**నవంబర్ ‘24 పజిల్ – దానియేలు గ్రంథము (11–12 అధ్యాయాలు)**

**అడ్డం:** 3.నిర్ణయ 4.మిఖాయేలు 7.పరిశుద్ధ నిబంధన 9.నిబంధన 11.శూరుడు 12.మేలుకొనెదరు

**నిలువు:** 1.అన్యులు 2.హేయమైన 5.యేటి నీళ్లపైన 6.ద్వీపముల 8.బందిపోటు దొంగలు 10.ధన్యుడు 11.శూరులు

**విజేతలు:** 1.జ్యోతి గంగారాం, కొంపల్లి 2. వై. సంతోష ఇమ్మాన్యుయేల్, సంగారెడ్డి 3. మహేశ్వరి, స్టడీ సెంటర్ 4. పి.సూసాన్, మల్కాజ్‌గిరి

* * * * * *

# థీమ్ సాంగ్స్ ఆల్బమ్

ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్, వివిధ కాన్ఫరెన్స్‌లలో పాడిన థీమ్ సాంగ్స్‌ను సేకరించి, ఎంతో కృషితో, వ్యయాన్ని ఖర్చు చేసి, ఒక ఆల్బమ్‌ను రూపొందించి మీ ముందుకు తీసుకువచ్చింది. ఈ ఆల్బమ్ ద్వారా, ప్రతి ఒక్కరూ పాటలను విని, మన ప్రభువును స్తుతించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం. ఇంకా ఎవరైనా ఈ ఆల్బమ్ సిడిని తీసుకోకపోతే తప్పక కొనుగోలు చేయవలసిందిగా మనవి చేస్తున్నాం. ఈ ఆల్బమ్ తయారీకి సహకరించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు డిపార్ట్‌మెంట్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.




– జి.గంగారావు, సెక్రటరీ,
ఆడియో విజువల్ డిపార్ట్‌మెంట్.
సెల్ – 9989951895

# దేవుడే దిగివచ్చిన వేళ!





ఆహా...!
పుడమే పులకించిపోయింది
పరలోకమే దిగివచ్చిందంటూ!

ప్రకృతే పరవశించిపోయింది
సృష్టికర్తే దిగివచ్చాడంటూ!

అంధకారమే చెదిరిపోయింది
దివ్యమైన వెలుగొచ్చిందంటూ!

లోకమే నిర్ఘాంతపోయింది
అగాపే ప్రేమ జన్మించిందంటూ!

సర్వసృష్టే సాష్టాంగపడింది
అద్వితీయ అవతారుడంటూ!

బంధకమే వంగిపోయింది
విమోచకుడే విచ్చేశాడంటూ!

అసత్యమే తలవంచింది
సత్యస్థాపన జరిగిందంటూ!

నిర్జీవమే ఉజ్జీవమొందింది
జీవాశ చిగురించిందంటూ!

కాలమే నిలువునా చీలింది
అతడే యుగపురుషుడంటూ!

చరిత్రే సంబరపడింది
క్రీస్తు శకాన్ని ముద్రించానంటూ!

జీవిత గమ్యమే అంగీకరించింది
జీవ మార్గం అతడేనంటూ!

నమ్మిన హృదయమే హర్షించింది
క్రీస్తే ఏకైక రక్షకుడంటూ!

– ఎస్. ఈశ్వర్ (ఆర్కిటెక్ట్)
మెహదీపట్నం జోన్

UESI PUBLICATION TRUST - TELANGANA BRANCH

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI Publication Trust, Telangana Branch
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.
(For Private Circulation Only)